



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 16, ఆగస్టు, 2025




# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క









- 16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం

7లో




# అసువులు బాసిన అమరవీరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్య దినోత్సవం

- కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో జిల్లా అభివృద్ధి : రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు

కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వేలాది మంది అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భారత 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక మున్సిపల్ ప్రగతి మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలో ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ యంత్రాంగం చేపట్టిన గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు.



2వ పేజీలో...



# కలెక్టరేట్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జెండాను ఎగరవేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య( మేజర్ న్యూస్) - 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జెండాను ఎగరవేశారు, ముందుగా కలెక్టర్ జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు, అనంతరం పోలీస్ యంత్రాంగం చేపట్టిన గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ బానిస సంఖ్యలను విడిపించేందుకు సాగిన సుదీర్ఘ పోరాటంలో

2వ పేజీలో...

# అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి

కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, ఈ పరిస్థితు అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని




- దశాబ్దాలు గడుస్తున్నా పేదల దరిచేరని స్వతంత్ర ఫలాలు
- ఆర్థిక వ్యత్యాసాలు, మతోన్మాదం దేశపురోగమనానికి విఘాతం
- స్వాతంత్ర్య వేడుకల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

2వ పేజీలో...

# అసువులు బాసిన అమరవీరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్య దినోత్సవం




మొదటి పేజీ తరువాయి



అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ మహాత్మా గాంధీ నాయకత్వంలో సాగిన పోరు బాటలో నేల కొరిగిన అమరులకు నివాళి అర్పిస్తూ 79 వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి పుట్టినిల్లు, జాతికి వెలుగులు అందించే పాల్వంచ కేటీపీఎస్, దేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో కీలకమైన హెవీ వాటర్ ప్లాంట, దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఐ.టీ.సీ పేపర్ కర్మాగారం, గోదారమ్మ కిన్నెరసాని పరవళ్ళతో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అత్యధిక అటవీ విస్తీర్ణంతో దేశ మూల వాసులైన ఆదివాసులు ఉన్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా మాంచెస్టర్ ఆఫ్ తెలంగాణ గా ఏకో టూరిజం కేరాఫ్ గా నిలిచిందన్నారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊది రణం చేసిన వీర భూమి కొనియాడారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో భద్రాద్రి కొత్తగూడెం అబివృద్ధిలో అగ్రస్థానంలో నిలవనుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సశ్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ను గత ఆగస్ట్ 15 న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. గోదావరి కృష్ణ నదుల అనుసంధానంగా రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవం చేశామని, దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశామని, దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భద్రాద్రి రామాలయం అబివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి రూ 34 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి పై రెండో బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశామని, పాండురంగాపురం నుంచి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ మంజూరు కాగా భక్తులు సౌకర్యార్థం సారపాక వరకు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. కొత్తగూడెం నుంచి కిరండోల్ రైల్వే కనెక్టివిటీతో భద్రాచలం రామాలయం దర్శనముకు వచ్చే భక్తులకు సౌకర్యంతో పాటు ఎకో టూరిజంకు రైల్వే కనెక్టివిటీ కీలకం. ఆదివాసుల చరిత్ర సంస్కృతి నాగరికత సమాజానికి తెలిసేలా ట్రైబల్ మ్యూజియం భద్రాచలం లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఫీజుబిలిటీ రిపోర్ట్ ఆధారంగా వారి సూచనలకు తగ్గట్టుగా భూ సేకరణ చేసి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అడుగులు వేస్తున్నామన్నారు. అశ్వారావుపేటలో కొబ్బరి పరిశోధన కేంద్రం, కొత్తగూడెంలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి ప్రతిపాదన చేశామన్నారు. పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు రూ 93 కోట్లతో చేస్తున్నామన్నారు. గోదావరి నదిపై ప్రయాణాలు జరిగేలా వాటర్ వేస్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుంది. తెలంగాణ గ్రోత్ ఇంజిన్ గా నిలిచిన సిరులు తల్లి సింగరేణి విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నాట్లు తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు.

# కలెక్టరేట్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





మొదటి పేజీ తరువాయి

ఎందరో మహానుభావులు అసువులు బాసారని, వారి పోరాట ఫలితంగానే నేడు మనం భారతీయులకు స్వేచ్ఛగా ఉంటున్నామని, ఎన్నో అసమాన త్యాగాలతో సాధించుకున్న దేశాన్ని ప్రపంచ పటంలో ముందు వరుసలో నిలిపేందుకు యువత నడుం బిగించాలని, మహనీయుల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మేధాశక్తిని పెంచుకుని దేశ మహోన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు, అదేవిధంగా జిల్లా గ్రంథాలయ ఆవరణలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు జాతీయ జెండాను ఎగరవేశారు, వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొనగా పలు ప్రభుత్వ శాఖలలో అంకితభావంతో పనిచేసిన పలువురు ఉద్యోగులకు ఉత్తమ అవార్డు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు

# దరిపల్లిలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం




**ఇల్లందు ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్) –** సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్, పాలిటెక్నిక్, ఎంబీఏ, ఎంటెక్)లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం ప్రాంగణం దేశభక్తి గీతాలతో మారుమ్రోగింది. ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరివల్లి కిరణ్ జెండా ఆవిష్కరణ చేసి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం అనేది మన మహానాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపార త్యాగాల ఫలితం. వారు తమ ప్రాణాలు అర్పించి సాధించిన ఈ స్వేచ్ఛను మనం కాపాడుకోవడం, మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం యువత ప్రధాన కర్తవ్యం. క్రమశిక్షణ, సమయపాలన, సమాజ సేవ వంటి విలువలను ఆచరిస్తే మాత్రమే భావితరాలకు ఒక సమృద్ధమైన దేశాన్ని అందించగలుగుతామన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం కళాశాల ఎన్సిసి విద్యార్థులు అద్భుతమైన గౌరవ వందనం ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, కవితలు, నృత్యాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దేశభక్తి ఉత్సాహాన్ని పంచుకున్నారు. కార్యక్రమం ముగింపులో స్వీట్లు పంచి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దరిపల్లి కళాశాలలో భవిష్యత్తులో వచ్చే ఉద్యోగాలకి అవసరమైన కోర్సులు గుర్తించి వాటిని నూతనంగా పాలిటెక్నిక్ డిప్లమా, బి.టెక్ మరియు ఎంటెక్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ – ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్, నెట్వర్క్, క్లౌడ్ కంప్యూటర్ అండ్ బిగ్ డేటాలి ప్రవేశపెట్టి తద్వారా ఖమ్మం పట్టణ, రూరల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థుల ప్లేస్మెంట్ లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలకి అకాడమిక్స్ లో మొదటి ర్యాంకు తెచ్చుకున్న బుర్హానుద్దీన్ కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరివల్లి కిరణ్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన అవుట్ డోర్ గేమ్స్ క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షార్ట్ పుట్ అండ్ ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, క్విజ్ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానం వచ్చిన వారికి వివిధ విభాగాపతుల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు మానస, ప్రియాంక, పుల్లయ్య, రమ్యశ్రీ, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రావణి, మమత రహమతుల్లా, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి

మొదటి పేజీ తరువాయి




సిపిఐ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సెయింట్ మేరీస్ పాఠశాల, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటో స్టాండులు, హమాలి కార్మికుల అడ్డాలు, చిరువ్యాపారులు కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ పరిపాలకుల నుంచి దేశానికి విముక్తి లభించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు పేదల దరిచేరలేదన్నారు. దేశం అభివృద్ధిచెందుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు ప్రజలవైపు విస్తరించడం లేదని, తొంబై శాతం దేశ సంపద పదిమంది బకాసురుల చేతిలో మగ్గుతుండగా కేవలం పది శాతం సంపద 90శాతం ఉన్న ప్రజల చేతిలో ఉందని అన్నారు. మతం పేరుతో, కులంపేరుతో సమాజాన్ని విభజిస్తూ కేంద్రం పబ్బం గడుపుకుంటోందని, కేంద్రం కుయుక్తులను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, కె రత్నకుమారి, యాంత్ర మహేష్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ పతాకం..





ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా అధికారుల కార్యాలయాలలో, పాఠశాలలలో, స్థానిక బ్యాంకుల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలు నిర్వహించారు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, జిసిసి కార్యాలయంలో మేనేజర్ పాపారావు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై బాలస్వామి, స్థానిక ఏటిడిఓ కార్యాలయంలో ఏటీడీవో చంద్రమోహన్, కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి,స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి, డిసిసి బ్యాంక్ వద్ద మేనేజర్ నాగభూషణం,లు జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, రావు గంగాధరరావు, మన్నెం అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ఆర్యవైశ్య నాయకులు ధారా యుగంధర్, చిన్నశెట్టి సత్యనారాయణ, ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, గాజు బోయిన ఏసుబాబు, టిడిపి మండల అధ్యక్షులు ఎండి వాలి పాషా, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, పసుమర్తి పెద్దబాబు, సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ రాఘవరావును సన్మానించిన మాజీ జెడ్పిటిసి పైడి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - సహకార సంఘం చైర్మన్ గా ఎల్లిన రాఘవరావు పదవీకాలం శుక్రవారంతో ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరి పదవి కాలాన్ని ఎన్నికల జరిగే వరకు పెంచుతున్నామని ప్రభుత్వం ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు స్థానిక డిసిసిబి బ్యాంకులో చైర్మన్ రాఘవరావును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్థానిక రాజకీయ నాయకులు, బ్యాంకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రాధాకృష్ణ, రావు గంగాధరరావు, చిన్న శెట్టి యుగంధర్, చిన్న శెట్టి సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ధారా యుగంధర్, డైరెక్టర్ బొల్లికొండ నాగేశ్వరరావు, ఉలవల రాంబాబు, మేనేజర్ నాగభూషణం, సెక్రటరీ భూక్యా శీను, తదితర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ చేసిన అధ్యక్షుడు రహీం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పార్టీ అధ్యక్షుడు షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెగలించిన స్వాతంత్ర సమరయోధుల ఘన చరిత్రను కొనియాడారు. ఈ క్రమంలోనే పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ దిశలోనే మండల ప్రజలకు జనసేన కార్యకర్తలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగా చంద్రశేఖర్, నాగేంద్రబాబు, శ్యామ్ నాయుడు, నల్లగట్ల సత్యంబాబు, గోపాల్, జక్కా ప్రవీణ్, మల్ల శ్రీను, చెన్నకేశవులు, నామాల సూరిబాబు, లచ్చాపురం మాజీ సర్పంచ్ రావూరి రాజు, మహేష్, దారా సతీష్, పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తు అగమ్య గోచరం

### సర్కార్ సంఘాలు కార్మిక సమస్యలను పరిష్కరించలేవు

### ఏఐటీయూసీ అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)** - సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం మితిమీరడం మూలంగా పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విఠల్ రావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఆగస్టు నెల దాటుతున్నా ఇంతవరకు గడచిన 2024 - 25 సంవత్సరం లాభాల వాటా ప్రకటించలేదని, దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. కంపెనీ దివాలా తీయడానికి రాజకీయ జోక్యమే ప్రధాన కారణమని, కార్మిక సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య ధోరణిలో గత ప్రభుత్వాని కంటే ఈ ప్రభుత్వం మించిపోయిందన్నారు.అధికారులు సైతం తమకు రావలసిన పిఆర్పి కోసం నల్ల బ్యాడ్జీలు పెట్టి ఆందోళన నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కంపెనీకి అధిక లాభాలను తీసుకు వస్తున్నామని చెబుతున్న ఈ ప్రభుత్వం కార్మికుల జీతాల కోసం ప్రతి నెల వెతుక్కోవడం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెట్టాల్సిన సేఫ్టీ ట్రైపార్టైడ్ మీటింగ్ ఏడాది గడిచిన పెట్టడం లేదని, దీని మూలంగా రక్షణతో తీయవలసిన బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలుగుతుందని అన్నారు. సర్కార్ సంఘాలు కార్మికుల సమస్యల ను పరిష్కరించలేవని, అందుకోసం పోరాట మార్గమే కార్మికులకు శరణ్యం అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కంపెనీ సొమ్మును 19వేల కోట్లు వాడుకుంటే, ఈ ప్రభుత్వం 34 వేల కోట్లు బకాయి పడిందని అన్నారు. కార్మికుల అలవెన్స్ లు, కార్పొరేట్ హాస్పిటల్ సౌకర్యం, క్యాడర్ స్కీమ్ ప్రమోషన్లు, ప్రతి కార్మికునికి సొంత ఇంటి పథకం, డిస్మిస్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం లాంటి అనేక సమస్యలు ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని దియబట్టారు. ఇల్లందు ఏరియాలో నూతనంగా ప్రారంభించబోతున్న రోంపేడు ఓసి కింద భూములు కోల్పోయిన రైతులకు మెరుగైన నష్టపరిహారాన్ని అందించాలని, బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికుల ద్వారానే వెలికి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ప్రభుత్వంతో కుమ్మక్కై కార్మిక సమస్యలను కాలరాస్తే అంతా ఏకమై పోరాటం చేస్తామని రంగయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, కార్యదర్శి బొబ్బిశెట్టి సత్యనారాయణ, జెకె ఓసి పిట్ సెక్రటరీ నాదెండ్ల శ్రీనివాసరెడ్డి,నాయకులు వలి, పరమేష్ పాల్గొన్నారు.

# ఈనెల 21 తేదీన మండలానికి సీఎం రేవంత్





బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే

సీఎం పర్యటన పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)** - ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు శుక్రవారం ఆయన బెండాలపాడు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ పాల్గొనబోతున్నారు అని అన్నారు.సీఎం పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా సభా స్థలం హెలిప్యాడ్ ప్రదేశం అలాగే భద్రతా ఏర్పాట్లు స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోలీస్ శాఖ ఉన్నతాధికారులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివరామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మాలోతు భోజ్యా నాయక్,బొర్రా సురేష్, సారేపల్లి శేఖర్, రాముడు, పాల్గొన్నారు.

## ఘనంగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు









**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)**- భారతదేశ సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్ని శలు కృషి చేసి అసువులు బాసిన, మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ అన్నారు. 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు.ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ జాతీయ జెండాను ఎగురవేసినారు. ప్రజలకు,అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థినీ విద్యార్థులకు 79వ భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు పి ఓ, రాహుల్ తెలిపారు.. ఈ నేపథ్యంలో ఐటీడీఏ పి ఓ బి,రాహుల్ మాట్లాడుతూ, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటివారు మనకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని,మహనీయుల ఆశయాలు త్యాగల స్ఫూర్తి తో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వేల సంవత్సరాల చారిత్రిక సాంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి సామరస్య సహనమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మనదేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయని ఆయన కొనియాడారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ప్రాచీన సంస్కృతి సాంప్రదాయలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా, వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం, మౌలిక వసతులు సాగునీరు. త్రాగు నీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో నాకు అవకాశం కలిగినందు కు ఎంతో సంతోషిస్తున్నానని తెలియజేశారు.

### గిరిజన విద్యా సంక్షేమం (గిరిజన విద్యా సంక్షేమం)

ఆశ్రమ పాఠశాలలు-60,పోస్టు మెట్రిక్ హాస్టల్స్-33,ప్రీ మెట్రిక్ హాస్టల్స్-22,జిపిఎస్ పాఠశాలలు-234 ఐటీడీఏ పరిపాలనలో సాగుతున్న అని తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అవసరమగు నోట్ పుస్తకములు, బెడ్ షీట్స్, కార్పెట్స్, టవల్స్, రెండు జతల యూనిఫార్మ్ ఒక జత తెలుపు యూనిఫార్మ్, నైట్ డ్రెస్సులు, టీ-షర్ట్, షార్ట్ అందజేసినట్లు తెలిపారు..

### ఉద్దీపకం -2 వర్క్ బుక్స్

ప్రాథమిక స్థాయి విద్యార్థుల నైపుణ్యం పెంపుదల కొరకు నిపుణులైన ఉపాధ్యాయులతో ఉద్దీపకం (గణితం,ఆంగ్లము సబ్జెక్టులలో) వర్క్ బుక్స్ తయారు చేసి విద్యార్థులకు సులభ రీతిలో అర్థం అయ్యేలా బోధించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి ప్రతి ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థికి ఉద్దీపకం -2 వర్క్ బుక్స్ అందించడం జరిగిందని తెలియజేశారు.

# జూలూరుపాడులో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు





ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంద్రాగస్టు వేడుకల్లో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో తాళ్లూరి రవి జాతీయ జెండాను ఎగురవేసారు. మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి శ్రీనివాస్ జాతీయ జెండా ఎగరవేసారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాదావత్ రవి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. జూలూరుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు చీమలపాటి బిక్షం జాతీయ జెండా ను ఆవిష్కరించారు. జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, అటవీ శాఖ కార్యాలయంలో డిఆర్ఓ నాసర్ బి, కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ పద్మజ, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏడిఈ రవికుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మురిసిన మువ్వన్నెల జెండా







**ప్రతి చేతిలో జాతీయ పతాకం**

**ప్రతి నోటా జాతీయగీతం**

**అశ్వారావుపేట వాసుల్లో ఉప్పెనెల ఎగసిన దేశభక్తి**

**అంబరన్నంటిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలు**

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** ఒకే ఊరు...ఒకే మతం.. ఒకే జాతి.. ఒకే సమానత్వం అనే నినాదం అశ్వరావుపేట వాసుల్లో అంబరాన్ని అంటింది. అశ్వరావుపేట వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ మత కుల సమానత్వాలు మానవతా దృక్పదాలు వెల్లివెరిశాయి. విద్వేషాలు అనేవి దరిదాపులలో కనపడనీయకుండా జరిపిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పసి మనసులలో సైతం దేశాయత భావాన్ని దేశంపై ప్రేమని పెంపొందించే విధంగా లేత హృదయాలలో సమైక్యతకు చిహ్నాంగా పెంపొందించే విధంగా ఉన్నాయి. జాతీయత వాదాన్ని దేశ సమగ్రతను పెంచే వాతావరణ మధ్య జరిగిన ఈ వేడుకలు యువతకు స్ఫూర్తిదాయకంగా పలు ప్రదేశాలకు గుర్తుండిపోయేలా అశ్వరావుపేటలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్కూలు, ప్రెస్ క్లబ్బు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ విద్యా సంస్థలు, అనేక రకాలుగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో**

స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పలుచోట్ల స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రథమంగా అశ్వరావుపేట క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించి ప్రసంగిస్తూ నేటి యువతరం నైతిక విలువలు శ్రమ సాంకేతికతలతో దేశాభివృద్ధికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు.

**ప్రెస్ క్లబ్ లో వేడుకలు**

అశ్వరావుపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యేతో పాటుగా స్థానిక యువకులు స్థానికులు ప్రజలు పాల్గొని విజయవంతంగా కార్యక్రమాన్ని జరిగేలా తోడ్పడ్డారు. పాత్రికేయుల మధ్య జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని పాత్రికేయులకు శుభాకాంక్షలు అందజేశారు.

**పోలీస్ స్టేషన్లో**

స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి విఘాతం లేకుండా వారు నిరంతరం శ్రమిస్తామని ప్రజలకు పిలుపునిచ్చారు.

**మున్సిపల్ కార్యాలయంలో**

అశ్వరావుపేట మున్సిపల్ కార్యాలయంలో ఊరి ప్రజలు ప్రముఖులు వివిధపార్టీల శ్రేణులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు అందరూ పాలుపంచుకొని ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపించారు. ఈ క్రమంలో నిరుపేద విద్యార్థికి కొందరి సహాయంతో చదువు నిమిత్తం లాప్టాప్ అందజేసి,అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

# ఇలా అయితే నీరు తాగేది ఎలా?

**బాల్య తండాలో బోరింగ్ పక్కన డ్రైనేజీ**

**అధికారులు పట్టించుకోవాలని గ్రామస్తులు డిమాండ్**



**చండ్రుగొండ సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని పోకలగూడెం గ్రామపంచాయతీలో ఉన్న బాల్యతండా గ్రామంలో డ్రైనేజీ మరీ అధ్వానంగా తయారయింది. నీరు తాగే బోరింగ్ వద్ద నీరు పోవడానికి డ్రైనేజీ లేకపోవడంతో అక్కడే నీరు అగి బురద మయంగా మారుతున్నది. దీనిని పట్టించుకునే అధికారులే కరువయ్యారు. చేసేదేమీ లేక గ్రామస్తులు ఆ నీరుని బయటకు తీసే ప్రయత్నం చేశారు. ఇలా అయితే గ్రామస్తులకు దోమ కాటుకు గురై జ్వరం వ్యాప్తి చెందుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు డ్రైనేజ్ వద్దకు వెళ్లి బ్లీచింగ్ అదేవిధంగా నీరును బయటకు పంపించే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రమకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**శానిటేషన్ సూపర్వైజర్ శ్రీకాంత్ కు ప్రభుత్వ ప్రశంస పత్రం**



అశ్వరావుపేట టౌన్, సూర్య మేజర్ న్యూస్)–అశ్వరావుపేట మున్సిపాలిటీలో గత పది సంవత్సరాలుగా శానిటేషన్ సూపర్వైజర్ గా సేవలందిస్తున్న జొన్న మాల శ్రీకాంత్ కు అరుదైన గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తగూడెం పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా శానిటేషన్ సూపర్వైజర్ శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రశంస పత్రం అందుకున్నారు.గ్రామపంచాయతీ స్థాయి నుండి సేవలందిస్తున్న శ్రీకాంత్ ను పలువురు ప్రశంసించారు. అతనితోపాటు మున్సిపాలిటీలో ప్లంబర్గా సేవలు అందిస్తున్న విజయ్‌కు కూడా ఈ గౌరవం దక్కింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అతని సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

# తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా అశ్వాపురం తహసీల్దార్, స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తహసీల్దార్ మణిధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మణిధర్ మాట్లాడుతూ దేశ మనకు కల్పించిన స్వేచ్ఛని గౌరవిస్తూ, నైతిక విలువలతో ముందుకు వెళుతూ, భారతీయులుగా మన బాధ్యతను నివసిస్తూ దేశం కోసం ఎందరో అమరులు లేరని, మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితమే మనం స్వతంత్రాన్ని సాధించుకున్నామని ఆయన భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కాపాడుకోవటం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయ స్పెషలాఫీసర్ , ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, రెవెన్యూసిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రం అందుకున్న గురుకులాల ప్రిన్సిపాల్ నిరోషా, సర్వేయర్ నాగరాజు




**అశ్వరావుపేటటౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ ప్రిన్సిపాల్ జి నిరోషా, ఎమ్మార్వో ఆఫీస్ నుండి విధులు నిర్వహిస్తున్న సర్వేయర్ నాగరాజు లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రం అందుకున్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ ప్రసాద్**



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణను తహసిల్దార్ కేఆర్ వి కే ప్రసాద్ ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించి, వారి సిబ్బందితో గౌరవ వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారుల బృందం,గ్రామ పెద్దలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఇల్లందు మార్కెట్ కమిటీ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే కోరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్నమని ఆ మహానుభావుల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకుసాగి సత్ప్రవర్తనతో బాధ్యతాయుతంగా నడలవాలని ఎమ్మెల్యే కోరం హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బిజ్జా వెంకటేశ్వర్లు, డైరెకర్లు బొల్లి రాజు, అశోక్, జింకు, భుక్యా శివలాల్, వసంతరావు, జగట వెంకటేశ్వర్లు, మార్కెట్ కార్యదర్శి సుచిత్ర, గ్రేడ్ 3 కార్యదర్శి నరేశ్ కుమార్, సూపర్వైసర్లు శ్రీనివాసరావు, రంజిత్, సెక్యూరిటీ గార్డు లక్ష్మయ్య, మునీర్, లక్ష్మి, విజయ, రమేష్, హరికృష్ణ, మధు, కార్తీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడల జెండా రెపరెపలు





**వైరా సూర్య మేజర్ న్యూస్::**
వైరా లో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వాడవాడలా జాతీయ జెండాను ఆవిష్కరించారు వైరా లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మండల కేంద్రాల్లోని గవర్నమెంట్ ఆఫీసులు బ్యాంకుల్లో ప్రాథమిక పాఠశాలలో పిల్లల మధ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వైరాలోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల నందు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు గాంధీ చౌక్ నందు వర్తక సంఘ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు కళ్యాణ్ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి న్యూ లిటిల్ ఫర్ స్కూల్ నందు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కాప మురళీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు త్యాగులను గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వనమా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నేటి మన ఈ స్వాతంత్ర సంబరం ఎందరో త్యాగ వీరులు త్యాగఫలం అని భరతమాత దాస్య సుఖాలకు విమోచనం శుభదినం అమరవీరుల త్యాగఫలాన్ని అనుభవిస్తూ వారి ఆత్మకు శాంతి అర్పించే నివాళి దినం స్వాతంత్ర దినోత్సవం అని వారన్నారు ఎంతో త్యాగధనుల త్యాగమూర్తుల కృషి ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలిపారు ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వైరా లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు చింతోజు సీత పులి కృష్ణ ర్జున్ రావు గొల్లమందల బాబు ఆర్యవైశ్య కళ్యాణమండపము నందు కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు మిట్టపల్లి నాగేశ్వరరావు గోల్డ్ కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు అనుమో లు భాస్కరరావు ఆర్యవైశ్య సంఘం వైరా మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ మిట్టపల్లి వెంకటరమణ కొల్లా రాంబాబు తాటికొండ రాము కొమిరి శెట్టి శ్రీధర్ ఎంద్రపూడి శివశంకర్ రాయల జగదీష్ రాయపూడి వెంకటేష్ తదితరులు గ్రంధి లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం మన బాధ్యత - డా. గుండాల ధాత్రి

**- యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్వాతంత్ర్యం హక్కు కంటే బాధ్యతను గుర్తు చేస్తుందని యస్.బి.ఐ.టి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనుభవించటం అంటే మరింత బాధ్యతగా మెలగాలని, ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు తమ పనులలో నిజాయితీ, నిబద్ధత కలిగియుండటం ద్వారా దేవాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు.కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ సాధించిన స్వాతంత్ర్యం భవష్యత్ తరాలు ఫలప్రదం చేసుకోవాలని సూచించారు. ఈ తరం విద్యార్థుల కృషే వికసిత భారతదేశానికి మార్గదర్శకం చూపుతుందని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పోరాడే స్థాయి నుండి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదిగామని, ఈ క్రమంలో ఎంతో నేర్చుకొని ప్రపంచంలో బలమైన శక్తిగా తయారయామని, భవిష్యత్తు మనదేనని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, హెచ్.ఒ. డి.లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**:- ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే తనయుడు మాలోత్ విఘ్నేష్ నాయక్.**



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**
వైరా నియోజకవర్గ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం నుంచి పెద్దయెత్తున తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించిన యూత్ యువజన కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, షేక్ జాన్ పాషా (గన్ను) గార్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విఘ్నేష్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ తనయుడు మాలోత్ విఘ్నేష్ నాయక్ మాట్లాడుతూ.భారత దేశ పౌరులందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఈ దేశంలో ఎందరో స్వతంత్ర ఉద్యమకారులు అమరులు అయితే దేశం సిద్ధించింది ఎన్నో ఉద్యమాలు తర్వాత 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి భారత స్వతంత్రం వచ్చింది ఆ అమరులందరికీ జోహార్లు ఎందరో త్యాగాల ఫలితమే భారత దేశం అలాంటి భారత దేశంలో ఈనాడు పరిపాలిస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వం ఏ వ్యక్తి స్వేచ్ఛ కోసం భారత దేశం స్వతంత్రం కోసం పోరాటాలు తెచ్చుకున్నామో ఆ స్వేచ్ఛ ఈ రోజు లేదు రాహుల్ గాంధీ ఈ రోజు స్వతంత్ర భారత్ కోసం మళ్ళీ పోరాడుతున్నాడు బీజేపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పొదిలి హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, తోటకూర వీరబాబు, మున్నా యాదవ్, కలిపాక సాయి, దొంతెబోయిన సన్నీ యాదవ్, రావూరి అజయ్ పల్ల పురాజు, కొల్లి రమేష్, ఒర్సు గోపి, హరీష్, దినేష్, యూసఫ్ ఖాన్, వెంకట సాయి, లక్కీ, స్టాలిన్, ఫణి, చిన్ని, రామకృష్ణ, దుర్గ, త్రివేష్, శ్రీను, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన గౌరవ అధ్యక్షులు కొర్లపాటి



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఖమ్మం నగరంలోని బాబు రావు పెట్రోల్ బంక్ పెయింటర్స్ అడ్డ వద్ద జాతీయ జెండా ని సంఘం గౌరవ అధ్యక్షులు కొర్లపాటి సైదులు ఎగరవేశారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించడం కోసం అనేకమంది ప్రాణ త్యాగాల ఫలితంగానే మనకి స్వాతంత్ర ఫలాలు అందాయాని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుమ్మడి రామకృష్ణ ఏఎం రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్ పాషా గొలుసు జంగం చింతమల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం కార్యాలయంలో ఎగిరిన జాతీయ జెండా



**వైరా సూర్య మేజర్ న్యూస్:-**
79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు మందలపూడి మధుసూదన్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చెరుకూరి చలపతిరావు,కిలారి సురేందర్, బొల్లెపల్లి శ్రీనివాస రావు,పమ్మీ అర్జున్ రావు, గుండ్ల నాగేశ్వరరావు, ప్రదీప్, గాలి రామకృష్ణ, రామారావు, సూర్యదేవర వెంకటకృష్ణ పాల్గొన్నారు

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

**- ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో మద్దెల రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో పోదిల వెంకన్న, ఎంపీపీ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. వేముల స్రవంతి, నీటిపారుదల శాఖ కార్యాలయంలో డీఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక కార్యాలయంలో డా. అన్వేష్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ మనోహర్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో చైర్మన్లు, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఎస్డి వెంకన్న, ఆటో స్టాండ్ ల వద్ద యూనియన్ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

## ఉత్తమ ఎంపీడీఓ గా ధన్ సింగ్



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు. ఇల్లందు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న ధన్ సింగ్ జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా ప్రశంసాపత్రం లభించింది. ఈ సందర్భంగా మండల ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** 79 వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా బీజేపీ పట్టణ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 11 వ వార్డు,19 వ వార్డులో జరిగిన పతాకవిష్కరణలో సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్, శాసనాల రామయ్య, మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత, రేవల్ల నాగరాజు,శివకుమార్ ఖండేల్వాల్, మందవరాజు శ్రీనివాస్, పండు, సందీప్, రజత్ కోరి, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాటికి ఉత్తమ ఉద్యోగి అవార్డు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మండల ఎస్ ఈ ఆర్ పి శాఖ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఖమ్మం పాటి నరసింహారావు కు ఉత్తమ ఉద్యోగి అవార్డును జిల్లా కలెక్టర్ సమక్షంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధానం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం ఎస్ సి ఆర్ పి శాఖ మండల కమ్యూనిటీ కో– ఆర్డినేటర్ అయిన ఖమ్మంపాటి నరసింహారావు ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక కావడం పట్ల ఆయన బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని చీపురుగూడెం బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించి ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి విద్యార్థి చదువులలో ప్రత్యేక ప్రతిభను కనబరిచి ఉన్నతమైన చదువులలో రాణించాలన్నారు. ఈ క్రమంలోనే నేటి విద్యార్థులు రాబోవు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలం సిఆర్‌పిఎఫ్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఆర్పిఎఫ్ కమాండెడ్ రితేష్ ఠాగూర్..**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** ఏజెన్సీ ప్రాంతంలో నక్సలిజాన్ని పూర్తిగా అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సిఆర్పిఎఫ్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ ఎగురవేశారు. ముందుగా స్వతంత్ర సమరయోధుల మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో రితేష్ ఠాగూర్ మాట్లాడుతూ స్వాతంత్రం సాధించడానికి స్వాతంత్ర సమరయోధులు నిర్వహించిన పాత్రను కొనియాడుతూ సీఆర్పీఎఫ్ కుటుంబ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా 2025 సంవత్సరంలో శౌర్యానికి పోలీసు పథకం, మెటీరియస్ కి సర్వీస్ పథకం, సర్వీస్ పథకాలకు ఎంపికైన వారి పేర్లను ప్రకటించారు. ఉత్సవాలలో భాగంగా సిఆర్పిఎఫ్ జవానులలో ఐక్యత, క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి హర్ ఘర్ తిరంగా అభియాన్ తిరంగ్ మోటార్ సైకిల్ ర్యాలీ తోపాటు వాలీబాల్ టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. దేశంలో సామరస్యం స్నేహం, సామూహిక గర్వానికి ప్రత్యేకగా స్వీట్స్ సైతం పంపిణీ చేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గురుకులాలు, పంచాయతీ కార్యాలయాలు, పలు ప్రైవేట్ సంస్థలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చంద్రశేఖర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జీవుల్లారావు, ఎంపీడీవో కార్యాలయంలో కావూరి మహాలక్ష్మి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గురుకులాల్లో ప్రిన్సిపాల్లు, పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ సాయి తరుణ్, దేవాలయాల్లో ఆలయ మేనేజర్ రమణ, బ్యాంకులో మేనేజర్లు, జెఎస్ఆర్ పెట్రోల్ బంకు వద్ద యజమాని జంగాల శ్రీనివాసరావు, జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార అభివృద్ధికి తోడ్పడండి..





**లక్కీ డిప్ ద్వారా విజేతలకు బహుమతులు అందజేసిన యజమాని జంగాల శ్రీనివాసరావు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ఆర్ పెట్రోల్ బంక్ వ్యాపార అభివృద్ధికి తోడ్పడాలని యజమాని జంగాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 45 రోజుల క్రితం ప్రారంభించిన లక్కీ డ్రిప్ విజేతలకు శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ఆర్ పెట్రోల్ బంక్‌లో లక్కీ డ్రిప్ ఏర్పాటు చేస్తామని, డీజిల్ రూ 1000లు కొనుగోలు చేసిన వారికి, పెట్రోల్ రూ 500లు కొనుగోలు చేసిన వారికి కూపన్ ఉచితంగా అందజేశామని, 14 మంది విజేతలకు. ఆండ్రాయిడ్ టీవీ, మిక్సీ, రెండు చరవాణి లు, 10 వెండి కాయిన్స్ లు బహుమతులుగా అందజేశామన్నారు. పెట్రోల్ బంక్ వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సున్నం లలిత, గ్రామ పెద్దలు వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వరరావు, అయిలూరి కృష్ణారెడ్డి, పానుగంటి రాఘవులు, రుంజా శ్రీనివాస్, చల్లా రమేష్, వనమా శ్రీనివాసరావు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక







**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యాలయం ఆవరణలో జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతి నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ మువ్వన్నెల జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న భారతదేశ నిర్మాణాన్ని నేటితరం పాటుపడాలన్నారు. నేటి సమాజంలో అవినీతి, అరాచకం, స్వార్థ రాజకీయాలు, లంచగొండితనం పెరిగిపోయాయని నైతిక విలువలు దిగజారిపోయాయని, ఇలాంటి పరిస్థితుల్లో అత్యంత ప్రతిభావంతులు మౌనం దాలుస్తున్నారని, మంచి వారి మౌనం సమాజానికి మంచిది కాదన్నారు. నేటితరం విద్యార్థులు వీటిని గుర్తెరిగి సమాజం, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. అనంతరం భారత దేశ సంక్షేమం కోసం పాటు పడతా మని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పృథ్వీరాజ్, స్విట్జర్లాండ్ కు చెందిన టీమో హాజరయ్యారు. వీరితోపాటు అధ్యాపక ,అధ్యాపకేతర బృందం ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**– డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
**–16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, –ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ, –ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు, –స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గోన్న డిప్యూటీ సీఎం**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగి స్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించి ందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయ లకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దుల పల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సిడి చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద 35 వేల 645 మందికి 93 కోట్ల 50 లక్షల 82 వేల 840 రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రులు, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని, 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించబడుతుందని అన్నారు .రఘునాథపాలెం మండలంలో మంచు కొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసామని, మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్ల 65 లక్షలతో మంజూరు చేసామని, మున్నేరు నది



ఇరువైపులా 525 కోట్ల 36 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టామని డిప్యూటి సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో 9 లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ జిల్లాలోని 248 ఉన్నత పాఠశాలల్లో 759 డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నా మని, జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 కోట్ల 96 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులను చేపట్టామని అన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 345 కోట్ల 21 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశామని, వడ్డీ లేని రుణాల పథకం క్రింద జిల్లాలో 19 వేల 27 మహిళా సంఘాలకు 37 కోట్ల 88 లక్షల రూపాయలు విడుదల చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 215 క్లెయిమ్ లకు 2 కోట్ల 26 లక్షలు అందజేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 955 ప్రభుత్వ పాఠశాలల్లో 23 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 821 అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు.జిల్లాలో ప్రత్యేకంగా మహిళా సంఘాల ద్వారా మహిళా మార్ట్, 64 స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇసుక రీచ్ ల నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామని అన్నారు. ఇందిరా మహిళ డైయిరీ క్రింద 20 వేల స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో 40 వేల గేదెలను మంజూరు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని, మధిర నియోజకవర్గంలో 5 మండలాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని అన్నారు. 2025–26 సంవత్సరంలో నూతనంగా 7 గురు ఎస్సి విద్యార్థులకు అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద నిధులు మంజూరు చేశామని, 2025–26లో వన మహో త్సవం కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 18 లక్షల 38 వేల మొక్కలు నాటామని అన్నారు. సత్తుపల్లి పట్టణం లోని నీలాద్రి అర్బన్ పార్క్ లో సఫారీ వాహనాలు, పర్యావరణ అవగాహన లైబ్రరీ, బోటింగ్ ఏర్పాటు చేశామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 4 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారురాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని ఆవిష్కరించిందని, జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశామని, ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు, చిన్న పిల్లల ప్లే ఏరియా అభివృద్ధి చేశామని,జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరి యా, బర్డ్ వాచింగ్ కు చర్యలు తీసుకు న్నామని అన్నారు.అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై ఖమ్మంలోని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్, హార్వెస్ట్ స్కూల్, న్యూ విజన్ హై స్కూల్, కేజీబీవీ చింతకాని, టేకులపల్లికి చెందిన టీజిఎస్.డబ్ల్యూఆర్ ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి డిప్యూటీ సి.ఎం., జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం వన సంరక్షణ సమితి సభ్యులకు 9 లక్షల 20 వేల విలువ గల ఒక ట్రాక్టర్, 10 లక్షలు విలువ గల ఒక అశోక్ లే ల్యాండ్ దోస్త్ వాహనం డిప్యూటీ సి.ఎం. అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.










# డిప్యూటీ సీఎం చేతుల మీదగా అవార్డులు అందుకున్న ప్రభుత్వ అధికారులు










## స్వతంత్ర దినోత్సవ సందర్భంగా భారత పౌరులందరికీ శుభాకాంక్షలు

### :- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్




**వైరా సూర్య మేజర్ న్యూస్:-**
వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం మండల కాంగ్రెస్ కార్యాలయంలో నందు కూడా జాతీయ జెండాను ఆవిష్కరించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.మాట్లాడుతూ.వైరా నియోజకవర్గ ప్రజలకు 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను . ఈ దేశంలో ఆనాడు బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా దేశం మొత్తం ఒక్కటై ఎందరో స్వతంత్ర ఉద్యమకారులు అమరులు అయితే బ్రిటిష్ పరిపాలన నుంచి విముక్తి పొంది భారతదేశ స్వతంత్రంగా ఏర్పడింది సందర్భంగా ఈ దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పరిపాలన సాగిస్తుంది ఆనాటి త్యాగమూర్తులకు కొంచమైన గౌరవాన్ని ఇవ్వకుండా కించపరుస్తూ మాట్లాడుకుంటూ స్వతంత్రానికి దూరంగా ఉండే బ్రిటిష్ పరిపాలనకు అనుకూలంగా వ్యవహరించిన భారతీయ జనతా పార్టీ ఈరోజు పరిపాలిస్తుంది వారికి రాజ్యాంగ విలువల గురించి స్వతంత్రం సమరయోధుల విలువ గురించి భారతదేశ విలువ గురించి ఏమాత్రం తెలియదు మరో ముఖ్యమైన విషయం ఏంటంటే ఈనాడు దేశంలో దొంగ ఓట్ల సృష్టించుకుని పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖచ్చితంగా వారు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు పోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాను ఎప్పుడైతే ఈ దేశంలో బిజెపి పాలన అంతమవుతుందో అప్పుడే మళ్ళీ స్వతంత్రం సిద్ధించినట్లుగా మనందరం భావించుకోవాలి. వారి పరిపాలన ఆ విధంగా కొనసాగుతుంది కాబట్టే నేను ఈ విధంగా మాట్లాడుతున్నాను. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి భారతాన్ని ఏకం చేశారు ఆ తోరణాలు బిజెపి భారతదేశం ఏకమవుతుందని ఆలోచించి దొంగ ఓట్లు ముద్రించుకొని అధికారం చేపట్టే రాజ్యాంగాన్ని డెమోక్రసీనే నాశనం చేస్తున్నారు తస్మాత్ జాగ్రత్త నరేంద్ర మోడీ తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అప్పుడే నిజమైన స్వతంత్రం భారతదేశ వారికి మళ్లీ వస్తుందని తెలియజేస్తున్నాను... కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటి స్వాతంత్ర్య సంబురం, వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరంకితం కావాలి, -ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయం ప్రతి ఒక్క అధికారి పనిచేయాలి**
**-కలెక్టర్ క్యాంపు, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వెలకట్టలేని వీరుల పోరాటాల ఫలితం ఎంతో మంది త్యాగాలతో స్వాతం త్ర్యం సాధించుకున్నామని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం జుబ్లీపురాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు కలెక్టర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాగణంలోని గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేటి స్వాతం త్ర్య సంబురం వెలకట్టలేని వీరుల త్యాగాల రూపమని, అలు పెరుగని పోరాటాల ఫలితమని అన్నారు. బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి దేశ విముక్తి కోసం అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిప్యూటీ జడ్పీ సీఈవో నాగ పద్మజ, పీఆర్ ఎస్ఇ వెంకటరెడ్డి, పీఆర్ డిఇ మహేష్ బాబు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**వైరా సూర్య మేజర్ న్యూస్::**
79 వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు, డైరెక్టర్ డాక్టర కాపా మురళి కృష్ణ యన్.సి.సి. క్యాడెట్స్ కవాత్ సమక్షంలో పతాకావిష్కరణ గావించి విద్యా ర్థులు దేశభక్తి భావన, జాతీయ నాయుకుల త్యాగా లు, స్వాతంత్ర్య స్ఫూర్తిని విద్యార్థి దశ ను%శీ%డే అలవర్చుకోవాలని, జాతీయ సమతను కాపాడు కుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ సందర భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు , డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళి కృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసంఎంతోమంది దేశ నాయకులు వారి ప్రాణాలను ప్రణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకోచ్చారని అటువంటి దేశ నాయకుల త్యాగాలను స్మరించుకొని విద్యార్థులందరూ దేశభక్తిని కలిగి ఉండాలని మాట్లాడినారు. మన దేశం ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలంటే భావి భారత పౌరులైన మీరు మరియు మన దేశ యువతే మన ఆర్థికశక్తికి వెన్నుముక కాబట్టి యువత పెడ దోవ పట్టకుండా అత్యున్నతమైన విద్యను అభ్యసించి దేశ సమగ్రతను, కాపాడుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాగా నిలబడాలని విద్యార్థులకు, యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో, కుర్రా సుమన్, ప్రిన్సిపాల్స్ షాజీ మాథ్యూ, భువనప్రసాద్, ఎ.ఓ. నరసింహరావు మరియు యన్.సి.సి. క్యాడెట్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ డీసీపీ లా %ు%అర్డర్ ప్రసాద్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హెూంగార్డు,మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ...మన ఈ స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ ..మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి జిల్లా పోలీస్ వ్యవస్తకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్, శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# కూసుమంచి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

## – రెపరెపలాడిన త్రివర్ణ పతాకం....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో, వాడవాడల్లో మూడు రంగుల జాతీయ జెండా రెపరెపలాడింది. మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రతి ఆఫీస్ లు, స్కూళ్ళలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కూసుమంచి రెవెన్యూ కార్యాలయం తహసీల్దార్ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు, విద్యాశాఖ ఆఫీస్ లో ఎంఈవో రామాచారి, విద్యుత్ శాఖ ఆఫీస్ లో ఏడీఈ కోక్యనాయక్, డివిజన్ అగ్రికల్చర్ కార్యాలయంలో ఏడీఏ సతీష్, మండలం అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో రామడుగు వాణి, ఐకేపీ ఆఫీస్ లో ఏపీఎం శ్రీనివాస్, కూసుమంచి పోలీస్ స్టేషన్లో సీఐ సంజీవ్ మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో త్యాగాలు చేశారని, వారి త్యాగాలను మనం నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు వస్తున్న నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని, మండల పరిషత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూసుమంచి ఎంపీవో అప్పారావు, ఎంఈవో రామాచారి, ఈసీ కరుణ, ఉద్యోగులు హాజరైయ్యారు.

**గ్రామగ్రామాన జెండా పండుగ..**

కూసుమంచి మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయంలలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రైతు వేదికలో ఏఈవోలు, పశువుల వైద్యశాలలో డాక్టర్లు తిరంగ జెండాను ఆవిష్కరించారు.

# మహనీయుల త్యాగ స్ఫూర్తి కాపాడాలి : దయాకర్ రెడ్డి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూసుమంచి, ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం మహనీయుల త్యాగ ఫలితమని, ఆ స్ఫూర్తిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యంగా ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఎన్నో మైలురాళ్లు సాధించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం మామిళ్ళగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో, ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకు న్నారు. పాఠశాల ప్రాంగణంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమం స్వాతంత్ర్య యోధుల సేవలను స్మరించుకోవటానికి ముఖ్యమైన వేదికగా నిలిచింది.స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవం సందర్భంగా విద్యార్థులు కవితలు, పాటలు, మరియు నాటికలు ప్రదర్శించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య సంగ్రామంలో భాగస్వాములైన మహానుభావుల త్యాగాలను గుర్తుచేసి, విద్యార్థులకు దేశభక్తి మరియు సేవా తత్పరత విలువలను నేర్పేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ ,డీన్ ఉమా, ప్రైమరీ ఇన్చార్జి మధు హారిక ,పిపిటి ఇంచార్జి గీత , %రాజు%కృష్ణ ,ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో శ్రీ చైతన్య పాఠశాలలో ఈరోజు పిల్లలందరం కలిసి శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరుపుకున్నాము..పిల్లలందరూ చక్కగా కృష్ణుని వేషంలో గోపికల వేషంలో అలంకరణ చేసుకొని వచ్చారు .పూజా కార్యక్రమాలు చేసిన తర్వాత, చిన్ని కృష్ణులతో ఉట్టి కొట్టించారు.దశావతారంలో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుని గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, , డీజీఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి , పి.పి .టి ఇంచార్జి గీత విద్యార్థులు ,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు పనిచేయాలి....

## –స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
## –జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అదనపు కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా మంచి పనితీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన అభయ హస్తం గ్యారెంటీ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణి వంటి వివిధ కార్యక్రమాలు అర్హులందరికీ చేరాలని, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా దోహదపడుతూ అధికారులు పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు

**-70 వేలతో శ్రీ రామకృష్ణ విద్యలయంలో చిల్డ్రన్ పార్క్ అభివృద్ధికి కృషి**
**విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లోనూ రాణించాలి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జగదీష్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

లయన్స్ క్లబ్ సేవలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలులయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఖమ్మం వైద్య విభాగం సూర్య: ఖమ్మం నగరంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి కొరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డెబ్బై వేలతో పార్కు సంబంధించిన పరికరా లను సమకూర్చి ఈరోజు విద్యార్థులకు అంకితం చేశారు ఈ చిల్డ్రన్స్ పార్క్ అనేది విద్యార్థులకు చదువు ఒకటే కాకుండా ఆటలతో మరింత ఉత్సాహంగా ఉండేందుకు,పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి, కొత్త స్కిల్స్ నేర్చుకోవడానికి, మరియు ఆనందంగా గడపడానికి ఉపయోగపడే స్థలం, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వి హనుమంతరావు మరియు కృష్ణమూర్తి డాక్టర్ డి.పి.సి రావు, విజయ్ సుబ్బారావు ఏటిపూరి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్ కు గ్యాలంటరీ అవార్డు



సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును స్వీకరిస్తున్న ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**సూర్య ప్రతినిధి**

**ఖమ్మం**

సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును స్వీకరిస్తున్న ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం పోలీస్ కమిషనర్ కు శౌర్య పతకం (గ్యాలంటరీ అవార్డు) లభించింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఎంతో ధైర్యసాహసాలతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు గాను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు కేంద్ర ప్రభుత్వం గ్యాలంటరీ మెడల్-2024 కు ఎంపిక చేసింది. ఈమేరకు హైదరాబాద్ గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్యాలంటరీ మెడల్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వీకరించారు. తమ ఉన్నతాధికారికి ఈ అవార్డు రావడం పట్ల ఖమ్మం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.......



మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు



చింతకాని పోలీస్ స్టేషన్లో జెండా వందన కార్యక్రమంలో ఎస్సై నాగుల్ మీరా

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
చింతకాని మండలంలోని తాసిల్దార్ కార్యాలయము, మండల ప్రజా పరిషత్ కార్యాలయము పోలీస్ స్టేషన్ తోపాటు అన్ని గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా, దేశభక్తి గేయాలతో ఘనంగా జాతీయ జెండాను ఎగురవేసి అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు. రెవెన్యూ కార్యాలయం నందు



తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన తాసిల్దార్ టి రమణారెడ్డి

తహసిల్దార్ టి రమణారెడ్డి జాతీయజె ండాను ఎగరవేసి జాతికి అంకితమైన నాయకుల వీర గాధలను వివరించారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీ డీవో చుంచు శ్రీనివాసరావు జండా వందన కార్యక్రమంను నిర్వహించారు.
స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా జాతీయ జెండాను ఎగరవే శారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు మండల అధికారులు ప్రెస్ క్లబ్ సభ్యులు మండల ప్రజలు పాల్గొన్నారు.

# కామేపల్లి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలో మండల కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ దయామణి జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా పండితాపురంఎస్సీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషలాఫీసర్ జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి మధుసూదన్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుధాకర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయికుమార్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి, వైద్యశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష పశు వైద్యశాలలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాగులు, ఐకెపి ఆఫీసులో ఏపిఎం వెంకట రామారావు, ఉపాధి హామీ పథకం మండల కార్యాలయంలో ఏపీవో శ్రీ రాణి గ్రంథాలయంలో లైబ్రరీయన్ లలిత కుమారి జాతీయ జెండాలను ఎగరవేశారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురారి, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వర్లు, మైస పాపారావు, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, చారి, సీనియర్ జర్నలిస్టు మురళి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను, విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, ఉపేందర్ , సహాయ కార్యదర్శులు గోసుల నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాస్, భాస్కర్, సభ్యులు నాగేశ్వరరావు, సూర్య బ్యూరో సత్యనారాయణ, జర్నలిస్టులు రమేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలలో జాతీయ జెండాలను ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మన్నె. ఉషా శారద,పోలీస్ స్టేషన్ లో ఎస్సై రమేష్ బాబు,ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి,ఎంఈఓ కార్యాలయం మురళీమోహన్రావు,ఐకెపి కార్యాలయంలో శంకర నారాయణ,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సాయి శివ, బనిగండ్లపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ప్రశాంత్, జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ఎర్రుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం ప్రత్యేక అధికారి ఎంపీడీవో బి సురేందర్ జాతీయ జెండాలను ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎర్రుపాలెం సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, పెద్ద గోపవరం సొసైటీ కార్యాలయంలో శీలం.అక్కిరెడ్డి,రాజుపాలెం సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడలు వెన్నపూస కృష్ణారెడ్డి అయ్యవారి గూడెం సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు కార్యాలయ సిబ్బందితో కలిసి జాతీయ జెండాలని ఎగురవేసి స్వీట్లు పంచారు.తమ పదవీకాలం సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి శ్రీనివాస రెడ్డి,తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు జవాజి భాస్కరరావు జాతీయ జెండాలను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను నెరవేశారు.ప్రైవేటు పాఠశాలలో పాఠశాలల కరస్పాండెంట్స్ జాతీయ జెండాల ను ఎగరవేసి స్వీట్లు విద్యార్థులకు పంచారు.

# ఘనంగా స్వతంత్రం వేడుకలు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



79 వ స్వతంత్ర వేడుకల పురస్కరించుకొని మనవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నారు పోగు అరుణ,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్ రెడ్డి ఉపేంద్రయ్య మువ్వన్నెల జెండా ఎగరవేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని పంచాయతీ కార్యదర్శులు ఎగరవేసి స్వతంత్ర వేడుకల గురించి ఉపన్యాసం చేశారు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలో యాజమాన్యం తోపాటు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మువెన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రమేష్, నరేష్ సర్వేరు తిరుమలరావు,అనీఫా, వెంకటకృష్ణ,కార్యదర్శి జ్యోతి, మల్లేశ్వరరావు అనిల్ కుమార్ రాజకీయ ప్రముఖులు మాజీ జెడ్పిటిసి సభ్యులుఎర్రబాబు, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం......


**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**




మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మున్నేరులో పడి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు చనిపోయిన విషయం అందరికీ తెలిసినదే. వయసుకు వచ్చిన కొడుకులు ఆ తల్లిదండ్రులకు అండగా ఉంటారనుకున్న సమయంలో ఆ కుటుంబానికి దూరం అవటం తీరని లోటని ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు.శుక్రవారం ఖమ్మం పరేడు గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతులమీదుగా 10,00,000 పది లక్షల రూపాయల చెక్కు ను భట్టి విక్రమార్క బాధిత కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీ రఘురామ్ రెడ్డి వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు మరీదు రామకృష్ణ గౌడ్ పర్చాగాని తిరుపతి రావు పర్చగాని సతీష్ నిమ్మతోట ముత్తయ్య మోచర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కిరీటం బహుకరణ .....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని నాగులవంచలోని గజగిరి లక్ష్మీనరసింహస్వామి కోదండ రామస్వామి ఆలయంలో ఉన్న రాజ్యలక్ష్మి అమ్మవారి కి దేవాలయ కమిటీ సభ్యులు ఎల్లంపల్లి చిన్న అప్పారావు, ప్రమీల దంపతులు సుమారు లక్ష రూపాయల విలువ చేసే వెండి కిరీటాన్ని బహుకరించారు .ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతి రావు , గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వరరావు, అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య ,ముత్తినేని వెంకటేశ్వరరావు,మద్దినేని వెంకటేశ్వరరావు ,తన్నీరు నరసింహారావు, కోలేటి పెద్ద బ్రహ్మం,ఏసు గోపయ్య , పరిటాల శ్రీను పూజారి యోగేంద్ర చార్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభకు పురస్కారాలు

**– 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు సేవా పురస్కారాలు**



**మధిర, సూర్య మేయర్ న్యూస్ :**

79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం పెరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా సేవా పురస్కారాలను అందజేశారు. దీనిలో భాగంగా మధిర మండల రెవెన్యూ పరిధిలో ధరణి/భూభారతి చట్టం అమలు తర్వాత అనేక మంది రైతులకు సేవలు అందించటమే కాకుండా విద్యార్థులకు సామాన్య ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా సకాలంలో వారికి కావలసిన సర్టిఫికెట్ల జారీ విష యంలో కనబరిచిన చొరవకు తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు, ఆర్. ఐ ఇస్లావత్ భాను ప్రసాద్ కు ఉత్తమ సేవ పురస్కారాన్ని అంద జేశారు. పన్నులు వసూళ్లలో ప్రతిభ కనబరచి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారాన్ని అందించారు. ఎన్పీడీసీఎల్ కంపెనీ పరిధిలో అత్యుత్తమ స్థాయిలో






సేవలందించిన మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏడీఈ ఎం. అనురాధ కి ఉత్తమ సేవా ప్రశంసా పురస్కారాన్ని వరంగల్ టీజీ ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో కంపెనీ డైరెక్టర్ వంగూరి మోహన్ రావు చేతుల మీదగా అందించారు. గత మూడు సంవత్సరాల క్రితం మధిర సబ్ డివిజన్ ఏడిఈ గా బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి తనదైన శైలిలో విద్యుత్ శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ వినియోగదారులకు అంతరాయాలు లేని విద్యుత్ సరఫరాను అందజేయడంలో ఆమె సఫలీకృతులయ్యారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తపరిచారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న కనకదుర్గ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 15 :**



ఎన్ఎస్పి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలల నందు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను ఖమ్మం నందు పరేడ్ గ్రౌండ్స్ లో ఇవ్వడం జరిగింది. దీనికిగాను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల కల్లూరు నందు ఎకనామిక్స్ జూనియర్ లెక్చరర్ గా విధులను నిర్వర్తిస్తున్న పి.కనకదుర్గ ఉత్తమ జూనియర్ లెక్చరర్ అవార్డుకు ఎన్నిక కావడం జరిగింది. జూనియర్ లెక్చరర్ గా, ఇంచార్జ్ ప్రిన్సిపల్ గా పనిచేస్తూ ఉత్తమ నైపుణ్యాలను కలిగి ఉండడమే కాకుండా, ఉత్తమ ఫలితాలు సాధించినందుకు కాను శుక్రవారం ఆగస్టు 15న పరేడ్ గ్రౌండ్ నందు ఖమ్మ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. పాఠశాల కళాశాల బృందం ఆమెకు కు శుభాకాంక్షలు తెలియజేయగా, కనకదుర్గ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాసేవల్లో నిర్లక్ష్యం వద్దు - సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**-విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**- భూ భారతి దరఖాస్తులను పూర్తి చేయాలి**

**-తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.¯ ఎనుబల్లి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ విజయ్ యాదవ్ ఐఏఎస్ శుక్రవారం సందర్శించి తనిఖీ చేపట్టారు.కార్యాలయ అధికారులను,సిబ్బందిని సమావేశపరిచి సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలను జారీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను పూర్తిచేసి ఏరోజు కా రోజు నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశారు. పెనుబల్లి మండలంలోని ప్రజా సమస్యలపై, దరఖాస్తులు ఇతర సేవల పరిశీలనపై అలసత్వం వహించద్దని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ అవసరాల కోసం వచ్చే దరఖాస్తుదారులను గౌరవిస్తూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్ చేసి తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. మీ సేవలో ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. రెవిన్యూ అధికారులపై ప్రజల నుండి ఫిర్యాదులు ఉన్నతాధికారులకు అందుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. భూభారతి దరఖాస్తులను పూర్తి చేసి ప్రజాసేవలను ఎప్పటికప్పుడు పరిష్కరించి పెనుబల్లి మండలం అగ్రస్థానానికి చేరుకోవాలని హితవు పలికారు. అనుకున్న పనులు అనుకున్న సమయంలో పూర్తి చేస్తామని ప్రజా అవసరాలకు తక్షణం స్పందించి, భూ భారతి దరఖాస్తు సేవలను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామని తాసిల్దార్ సూర్య నారాయణమూర్తి సబ్ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఏవో ప్రసాద్ రాజు, ఇరిగేషన్ అధికారులు, ఎంఈఓ, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాక రెపరెపలు

**- ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**- రెవెన్యూ, పోలీసు సిబ్బందికి నగదు రివార్డులు ఇచ్చిన తహసిల్దార్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు , పోలీస్ స్టేషన్, పంచాయతీ కార్యాలయాలు, నాలుగవ తరగతి విశ్రాంతి ఉద్యోగులు, ప్రభుత్వ ఆసుపత్రిలలో జాతీయ జెండాను ఎగురవేశారు.

**తహసిల్దార్ కార్యాలయంలో–** పెనుబల్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర పోరాటలో ఎందరో త్యాగాల ఫలితంగా స్వాతంత్రం సాధించుకున్నామని స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని భావితరాలకు తెలియజేయాలనీ తాసిహల్దార్ సూర్యనారాయణమూర్తి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ.. కాపాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని పెంపొందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సిబ్బంది సెలవులలో కూడా హాజరై విధులను నిర్వహిస్తు సేవలు అందిస్తున్నారని తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి అధికార సిబ్బందిని కొనియాడారు. వారి సేవలకు మెచ్చి కార్యాలయ సిబ్బందికి రూ.4 వేలు రివార్డుని ప్రకటించి అందజేశారు. అదేవిధంగా ప్రజల రక్షణకు, శాంతి భద్రతను కాపాడుతూ రేయి పగలు విధులు నిర్వహిస్తూన్న పోలీసు సేవలను గౌరవిస్తూ రూ. 1 వేలు రికార్డింగ్ ప్రకటించి ఏఎస్ఐ సత్యనారాయణకు నగదు ని అందించారు.

**ఎంపీడీవో కార్యాలయంలో–** ఎంపీడీవో అన్నపూర్ణ ఎంపీడీవో కార్యాలయం లో జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ నాయకుల స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

**వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్లో**

వియ్యం మందిర్ పోలీస్ స్టేషన్లో 79 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం జాతీయ జెండాను ఎగరవేసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. అదేవిధంగా 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంఈఓ కార్యాలయం, ఐకెపి కార్యాలయం, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, పంచాయితీ కార్యాలయాల్లో, విద్యుత్ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలలో అధికారులు మువ్వన్నెల జెండాని రెపరెపలాడించారు. జెండాకు సెల్యూట్ చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఏఎస్ఐ సత్యనారాయణ, పోలీసు శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఫోటో, వీడియో గ్రాఫర్ల మండల అధ్యక్షులు మోదుగు రాంబాబు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 15 :**



పట్టణంలో ప్రముఖ ఫోటో, వీడియో గ్రాఫర్ల మండల అధ్యక్షులు మోదుగు రాంబాబు 79వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పథకాన్ని శుక్రవారం తన ఫోటో, వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో స్టూడియో ఎదుట త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చారు అందులో భాగంగాఈ కార్యక్రమంలో భాగంగా ఫోటో వీడియో జిల్లా సలహాదారు ఏపూరి తిరుమలరావు ముఖ్య అతిథులుగా హాజరైనారు అనంతరం స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ అబ్దుల్ హబీబ్ ఫోటో గ్రాఫర్ల మండల అధ్యక్షులు రాంబాబు సెక్రటరీ రాయల వెంకటేశ్వరావు ,బంక వెంకట్ ఉపాధ్యక్షులు జంగిలి శ్రీను ఫోటో, వీడియో జిల్లా కార్యదర్శి ప్రముఖ చిత్రకారులు బి వి,ఆదురు ప్రభాకర్ రావు, రాహుల్, రవి, రామారావు ,బొడ్డు కృష్ణ, మేఘన రవి ,చలం , జె శ్రీను నాగరాజు బాలు ,రత్నం, ఫోటోగ్రాఫర్ల మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్య ట్యాలెంట్ స్కూల్లో కృష్ణాష్టమి సంబరాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



లక్ష్య టాలెంట్ స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల రూపాలంకరణలతో జాతీయ జెండాకి వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. శ్రీకృష్ణ జన్మాష్టమికి రాధాకృష్ణ లను పూజలు చేసి శ్రీ కృష్ణాష్టమి సంబరాలను ఉత్సాహంగా జరిపారు. లక్ష్య టాలెంట్ స్కూల్ ఆవరణంలో రాధాగోపికల అలంకరణలతో చిన్నారులు అలరించారు. ఉట్టిన కొట్టి కోలాటాలు, చిన్నారుల నృత్యాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బాల బాలికలు గోపికల అలంకరణలతో ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ద్వేషించిన

-ప్రకృతి ప్రేమించింది.
-అడవిని కాపాడిన అధికారికి ప్రశంస పత్రం.
-అటు పోట్లు ఎదుర్కొన్న ఆయనకే అవార్డు.
-ఒక సెక్షన్ లో 500 ఎకరాల అటవీభూమిని స్వాధీనం.
-అటవీ శాఖలో ఉత్తమ అధికారి పూనెం నాగరాజు.



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-**
మణుగూరు ఫారెస్ట్ సబ్ డివిజన్ రేంజ్ పరిధిలో మునుబోతుల గూడెం సెక్షన్ పరిధిలో రేగుల గండి, వేములూరు బీట్ పరిధిలో ఇన్చార్జ్ సెక్షన్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే అటవీ భూమిని అక్రమంగా పరిమితికి మించిన భూములను స్వాధీనం చేసుకొని ఉన్నటువంటి వలస ఆదివాసులు గుత్తి కోయలు నివసిస్తున్న ప్రాంతంలో సుమారు 500 ఎకరాల భూమిని కాపాడినందుకు ఆయనకు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి కిష్టా గౌడ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని నాగరాజుకి, ఆయనతోపాటు బీట్ ఆఫీసర్ మురళి కృష్ణకి అందజేశారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం కనీసం సెల్ఫోన్ సిగ్నల్స్ లేని ప్రాంతంలో అడవిని కాపాడాలని తన వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించి, అక్కడ నివసిస్తున్న ప్రతి కుటుంబానికి సుమారు 5 ఎకరాల భూమిని వారు వ్యవసాయం చేసుకునే విధంగా వారికి కల్పిస్తూ. అడవులను నాశనం చేయడం వల్ల కలిగే అనర్ధము, అడవులను సంరక్షించడం మరియు పెంచడం వలన కలిగే లాభం గురించి ఆదివాసులకు అవగాహన కల్పించి వారు స్వతహాగా భూమిని అప్పగించడం విధి నిర్వహణలో ఆయన గొప్పత నాన్ని ప్రశంసించారు. ఆయన అశ్వాపురం,మణుగూరు రేంజ్ లో, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, పలు సమస్యలతో సతమతమైనప్పటికీ ప్రకృతిని కాపాడినందుకు ఎవరు ద్వేషించినప్పటికీ అడవి తల్లి కరుణించింది ఆయనకు ప్రశంసా పత్రాన్ని అధికారుల చేత ఇప్పించింది. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మణుగూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి ఉపేంద్ర, ప్రసాదులకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. అటవీశాఖ అధికారులు ఇలాంటి అధికారులను పలువురు పర్యావరణ ప్రేమికులు అభినందించారు.

# మంత్రి తుమ్మలచే బెస్ట్ ఎంపీడీవో అవార్డు అందుకున్న ఎంపీడీవో రవీంద్రారెడ్డి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-**
79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర ంలోని ఏర్పాటుచేసిన అవా ర్డుల ప్రధానోత్సవం లో బెస్ట్ ఎంపీడీవో గా రవీంద్రారెడ్డి ఎంపిక అయ్యి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, శాఖ ల మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు చేతులు మీదుగా ఎంపీడీవో రవీంద్రారెడ్డి అవార్డును అందుకు న్నారు. ఈ సందర్భంగా మండల ంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ సేవలకు పురస్కారాలు....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిన వారికి స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం పురస్కారాలు అందజేస్తూ ఉంటుంది. అందులో భాగ ంగా మండలంలోని పలువురు ఉద్యోగులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ప్రశంసా పత్రాలను అందజేశారు. డిప్యూటీ తహశీల్దార్ ఈడురి జగదీశ్వరి, ఊటుపల్లి పంచాయతీ కార్యదర్శి సురేష్, తహశీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉపాధి హామీ ఈసీ వెంకటేశ్వరావు, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పి శంకర్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో భౌతిక శాస్త్ర అధ్యాపకుడు, ప్రిన్సిపాల్ టి బాలరాజు., ఇంగ్లీషు ఉపాధ్యాయుడు ఏ ప్రసాద్, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ డిగ్రీ గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రఘువరన్, భద్రాచల ంలోని ఐటిడిఎ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి రాహుల్ చేతుల మీదుగా ఉత్తమ సేల్స్ మెన్, పెట్రోల్ బంక్ నిర్వహణ బాధ్యత చేస్తున్న బాలు నాయక్ అందుకున్నారు. మండలంలో పలువురు ఉద్యోగులకు వాళ్ళ అందించిన ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందుకోవడంతో వారిని జిల్లా, మం డల అధికారులు, తోటి ఉద్యోగులు, సిబ్బంది, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సేవకు సత్కారం

-ఐటీడీఏ పీవో రాహుల్ చేతి మీదిగా సత్కారమందుకున్న బండారు రజనీకాంత్



**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)-**
79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సంద ర్భంగా ప్రభుత్వ వివిధ విభాగాల్లో పనిచే స్తున్న ఉద్యోగులకు పలు సేవ పురస్కారాలు ఐటీడీఏ పీవో రాహుల్ అందించా డు. ఉత్తమ సేవలు చేసిన ప్రభుత్వ కాంట్రాక్టు విభాగాలు పనిచేస్తున్న ఉద్యోగులను ఆయన శాలువా కప్పి సత్క రించారు. గత 20 సంవత్సరాలుగా విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న బండారి రజినీకాంత్ తాను చేస్తున్న సేవా కు ఐటీడీఏ పీవో నుంచి సేవా పురస్కార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# తుమ్మల ఆఫీసు, డిసిసిబిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు







**సూర్య ప్రతినిధి ఖమ్మం**
79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు క్యాంపు కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ పాల్గొనిన డాక్టర్ తుమ్మల యుగేందర్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ , కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో వెంకట ఆదిత్య , బ్యాంక్ పాలకవర్గ సభ్యులు పి.రామబ్రహ్మం ,ఉన్నతాధికారులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ , జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ ల పదవీకాలంను రాష్ట్ర ప్రభుత్వం మరొక ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు చిత్రపటాలకు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర రావు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ పునుకోలు రామ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై దర్యాప్తు జరిపించాలి

-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**
యూరియా కొరతపై దర్యాప్తు చేయించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సరిపడా యూరియా సరఫరా చేస్తున్నామని చెబుతుంటే కొరతకు కారణాలేంటో ప్రభుత్వం ఆరా తీయాలన్నారు. కొంతమంది సహకార సంఘాల నాయకులు ఎన్నో ఏళ్ళుగా ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని రైతులకు అందించాల్సిన యూరియా ను అక్రమంగా వ్యాపారులకు అమ్ముకుంటూ లక్షల రూపాయలు గడిస్తున్నారని,దీనిపై సమగ్ర విచారణ జరిపించి యూరియా బ్లాక్ మార్కెట్ లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,రైతులకు సకాలంలో సరిపడా యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం చేయాలి

## -బీజెపీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీజెపీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ పిలుపునిచ్చారు.మండలం కొత్తకొత్తూరు గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు, కూలీలతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా రైతులకు, కూలీలకు అందుతున్న పథకాల గురించి వివరించారు. అనంతరం కూలీలను, రైతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసేలా పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ



వైఫల్యాలపై ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,అనంత ఉపేందర్,మన్నే కృష్ణారావు ,మల్లెబోయిన గోవిందరావు,సూరేపల్లి జ్ఞాన రత్నం, రామకృష్ణ,తంగిళ్ళ సతీష్, దివాకర్,నాగసాయి,వెంకటేశ్వర్లు, కంటు లక్ష్మీనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంజనాద్రి స్వామివారికి వెండి అభయ హస్తం,పాదుకులు వితరణ చేసిన ఎన్నారై కరుణ శంకర్ రెడ్డి.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన కర్నాటి రామిరెడ్డి( లేటు) విశ్రాంతి ఉపాధ్యాయులు మరియు వారి ధర్మపత్ని వెంకట్రవమ్మ,వారి కుమారుడు,కోడలు కర్నాటి కరుణ శంకర్ రెడ్డి పిల్లలు జాహ్నవి, పార్థ సహకారంతో బనిగండ్లపాడు, బుచ్చిరెడ్డిపాలెం మధ్య ఉన్న అంజనాద్రి గుట్టపై వేంచేసి యున్న ఆంజనేయ స్వామి వారికి లక్ష 63 వేల రూపాయల విలువగల అభయ హస్తము,పాదుకులు ను గ్రామ పెద్దలు తో కలిసి ఆలయ అర్చకులు వేదాంతం రాధాకృష్ణమాచారి అందజేశారు. ఈ సందర్భంగా దాతను కరుణ శంకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపురం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, కోనా.సత్యనారాయణ గుప్తా, యరమల. నరసింహారెడ్డి,రామ్మోహన్ రెడ్డి,జంగా గురునాథరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, కొండారెడ్డి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, రేగళ్ల నాగిరెడ్డి,వేమిరెడ్డి రామిరెడ్డి, శివ నాగరాజు, పత్తి సుబ్బారావు, సాంబయ్య, పండు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం త్రివేణి లో అంబరానంటిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్ మరియు సింగర్ అజయ్ ఏసుదాస్ పాలొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి మాటాడుతూ జనని జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయేసి అన్న రామాయణ సూత్రాన్ని ప్రస్తావిస్తూ ఏ మానవుడికైనా కన్నతల్లి ఉన్న ఊరు కంటే స్వర్గం మరొకటి లేదని విద్యార్థులు భావి భారత పౌరులుగా బాధ్యతలు గుర్తించాలని ఆయన సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు దేశం పట్ల భక్తితో ఎదగాలని అన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం యోగ భూమి కర్మభూమి వేద భూమి ప్రపంచానికి విద్యని వెలుగుని పంచిన ఈ పుణ్యభూమిలో జన్మించడం మన పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. త్రివేణి పాఠశాల విద్యార్థులు కేవలం మార్కుల్లోనే కాదు సామాజికపరమైన అంశాల్లోనూ వారు ముందుంటారని దేశభక్తి ఈతులైన పౌరులుగా ఎదుగుతారని ఆయన అన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 79







సంవత్సరాల భారతదేశపు అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని భూమి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లోనూ భారతదేశ అభివృద్ధి ప్రపంచానికి తలమానికంగా మారిందని అంత గొప్ప అభివృద్ధిని సాధించడం ఏ ఒక్కరి వల్ల సాధ్యమవుదని భారత దేశ ప్రజలందరూ దేశభక్తి తో ప్రతిక్షణం దేశం కోసం తమ యొక్క జీవితాన్ని దేశ అభివృద్ధి కోసం వెచ్చించడం వలన ఇది సాధ్యమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## -అంగన్వాడి కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేసిన

## -ఉపాధ్యాయురాలు వడ్లముడి నాగమణి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో,ప్రభుత్వ పాఠశాలల్లో,అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.పంచాయతీ కార్యాలయంలో స్పెషలాఫీసర్స్ జెండా పండుగలో పాల్గొన్నారు.మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయురాలు వడ్లముడి నాగమణి జండా ఎగరవేశారు.పలు పాఠశాలల్లో విద్యార్థులు పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.దేశ స్వతంత్ర సాధన ఘట్టాలను ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివరించారు.

# 46 డివిజన్లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్**





స్థానిక 46 డివిజన్ జూబ్లీ పుర సారధి నగర్ లలో భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పలు చోట్ల (195,198,199,201, 208 బూత్ లలో) కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేశారు. మరియు 200 బూత్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ రజ్జి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, ఆ స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ అందాలనే లక్ష్యంతో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ రూపొందినదని వారు తెలిపారు. లిమంత్రితుమ్మల నాగేశ్వరరావు లి సహకారంతో మన డివిజన్ మీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు బూత్ స్థాయిలో ప్రతి ప్రాంతంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోదర సోదరీమణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3 టౌన్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, ఏ బ్లాక్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓ బి సి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, డివిజన్ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రభుత్వంపై ఆధారపడకుండా

## -స్వశక్తితో నిలబడాలి ఉపాధి మార్గాలు సృష్టించుకోవాలి

## -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రతి ఒక్కరూ ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వసక్తితో నిలబడేందుకు ఉపాధి మార్గాలు ఎంచుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు సూచించారు.మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరాల రుక్కరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ...ఉపాధి మార్గాలు చూపడంతో పాటు వారు కూడా స్వశక్తితో ఎదగాలని సూచించారు.స్టేట్ మ్యారేజ్ బ్యూరోస్ హెల్ఫర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభించటం సంతోషం అన్నారు.తద్వారా అనేకమంది మ్యారేజ్ బ్యూరోస్ ద్వారా వివాహాలు తీసుకొని ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పవతి,మాజీ ఎంపీటీసీ ముక్కంటి,లక్కం కొండలు నారాయణరావు, దేవపుంగు ప్రసాద్, కొమ్మినేని విజయబాబు, కోదాడ నియోజకవర్గం భూతం రోశయ్య,బండమీది మురళి,బ్రహ్మారెడ్డి,షేక్ నిజాముద్దీన్,ఈర్ల వాసు, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ వేల్పుల మోషయ్య,గద్దె రాణి,ఖమ్మం శోభ,ఎస్కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**- 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా**
**-భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ప్రచార రథం ప్రారంభం**
**-భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి**
**-వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్**
**-ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకం కావాలి**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఆగస్టు 15 ఖమ్మం నగరం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్ అండ్ గెస్ట్ హౌస్ దగ్గర జ్యోతిబాపూలే విగ్రహాల దగ్గర జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నిలపించారు అనంతరం జాతీయ జెండా ఎగరవేసి తదనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ప్రచార రథం అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతదేశంలో ప్రమాదంలో పొంచి ఉన్నది ఈ పరిస్థితిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మన హక్కులు కాపాడుకోవాలని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య గ్రంథం భారత రాజ్యాంగం మన దేశానికి ప్రాణం వంటిది ప్రజాస్వామ్యం రక్షించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని పరిరక్షించడం కర్తవ్యంగా భావించాలి రాజ్యాంగాన్ని రక్షించడం అంటే మన హక్కులను మన భవిష్యత్తును మనం కాపాడుకోవడం. రాజ్యాంగం లేకపోతే ప్రజాస్వామ్యం ఉండదు హక్కులు ఉండవు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ఎవరి ప్రయత్నాన్ని అయినా ప్రజలందరూ కలిసి అడ్డుకుందాం కులం మతం జాతి లింగ బేధాలు లేకుండా రాజ్యాంగం అందరిని సమానంగా చూస్తుంది యువతీ యువకులు రాజ్యాంగాన్ని కాపాడుతూ సామాజిక మార్పులకు న్యాయం వహించండి రాజ్యాంగం అందరికీ మార్గదర్శి అందరూ చదవాలి అర్థం చేసుకోవాలని ఆచరించాలి ఇంటింటికి రాజ్యాంగపు విలువలు చేరాలి మార్పు రాజ్యాంగంతో వస్తుంది దీన్ని ప్రతి పౌరుడు గ్రహించాలని గోపీనాథ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటోరింగ్ విజిలెన్స్ నాయకులు గుంతేటి వీరభద్రయ్య, టీపి జెఎసి చైర్మన్ విజయ్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బద్రునాయక్ , పొడకంటి





రాంబాబు,దాసరి శ్రీనివాస్, చిలకబత్తిని కనకయ్య, కొరిపల్లి శ్రీనివాస్, నరేంద్ర, పెళ్ళూరి విజయకుమార్, పెరుగు వెంకటరమణ యాదవ్, దామల్ల సత్యం , గుమ్మడి కనకరాజు, దరిపల్లి వీరబాబు, తెలగమల్ల గోవిందు, కొప్పుల రామారావు, అబ్దుల్ రెహమాన్, మట్టే ప్రసాద్, దారా సంజీవరావు, తోటమల్ల వీరబాబు, కుక్కల రాములు, ఐఓబి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివ సన్నిధిలో ప్రమాణ స్వీకారం

**- నీలాద్రిశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ**
**-చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు ప్రమాణ స్వీకారం.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



నీలాద్రిశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్గా చీకటి చిన్న నరసింహారావు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ హాజరయ్యారు. 13 మంది సభ్యులతో కూడిన ఆలయ కమిటీ సభ్యులతో ఈవో రజిని కుమారి నీలాద్రి స్వర స్వామి వారి సన్నిధిలో ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్ గా చీకటి చిన్న నరసింహారావు, సభ్యులుగా మిట్టపల్లి నరేంద్ర, జగదీష్ కుమార్, శ్రీనివాస్, మాణికల ప్రసాద్, మామిళ్ళ సత్యనారాయణ, భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బొడ్డు రామ లక్ష్మణ్, రాములు, రవి, భీమిరెడ్డి భద్రారెడ్డి, నాగిరెడ్డి, పావనీ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ... భద్రాచలం క్షేత్రం రీతిగా నీలాద్రిని అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తామని అన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ చైర్మన్ కి, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తమ బాధ్యతగా కృషి చేస్తామని ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. నీలాద్రి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి ఫారెస్ట్ అధికారులను చర్చించి ఏకో టూరిజం గా అభివృద్ధి చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఇదే కమిటీ గత రెండు మహాశివరాత్రిల ఉత్సవాలలో సమర్థవంతంగా నిర్వహించిందని కొనియాడారు. ఇదేవిధంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి నివేదికలను అర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చీకటి చిన నరసింహ మాట్లాడుతూ.... ఆలయ ప్రాముఖ్యతను, విశిష్టతను కాపాడుతూ ఆలయ అభివృద్ధికి ఆలయ నిర్వహణకు శక్తి వంచన లేకుండా పనిచేస్తామని అన్నారు. సభ్యులతో, అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ ఆలయ విశిష్టతను కాపాడుతూ నీలాద్రిశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి తెలిపారు. నూతన కమిటీ ని ఎమ్మెల్యే రాగమయి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ దళం మధ్య సండ్ర జన్మదిన వేడుకలు

**-మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలను పెనుబల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్ బాబు ఇంటి వద్ద సండ్ర జన్మదిన సంబరాలను నాయకులు కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు అధ్యక్షతన మండల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్ ని కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పటిష్టపరిచి గులాబీ దండు ఏకమై త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కృషి చేయాలని అందుకు గులాబీ దండు సిద్ధం కావాలని పార్టీ అగ్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్రావు, కోటగిరి సుధాకర్ బాబు, కనగాల సురేష్ బాబు, లగడపాటి శ్రీనివాసులు, కొప్పుల గోవిందరావు, గోదా చెన్నారావు, పానెం నాగేశ్వరావు, వేణు పాల్, మల్లెల సతీష్, పొట్లపల్లి నాగప్రసాద్, మద్దెల బాలకృష్ణ, తడికమల్ల శేఖర్, మద్దెల పుల్లయ్య,తడికమల్ల తాతారావు, ప్రకాష్, మరకాల చంటి, మరకాల వెంకీ, షేక్ గౌస్, సుభాని తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితులకు దండి పరామర్శ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద తండా కు చెందిన ఎక్స్ ఫారెస్ట్ ఆఫీసర్ మూడ్ రామ్మూర్తి భార్య రాజి ఇటీవల అనారోగ్యానికి గురైంది. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అక్కడి సిపిఐ శ్రేణులతో కలిసి వారి ఇంటి వద్దకు వెళ్లి బాధితురాలని పరామర్శించారు. ఆమె యొక్క ఆరోగ్య పరిస్థితిని భర్త రామ్మూర్తిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి సిపిఐ సీనియర్ నాయకుడు చందా నాయక్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ నాయకులు దేవ, గడ్డ, బాలాజీ ,భద్యా, సైదులు, లగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ ఎస్సై విశ్వతేజకు ప్రశంసా పత్రం



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ ఎస్సై ఏ విశ్వతేజకు ప్రశంసా పత్రం లభించింది. విధుల పట్ల ప్రతిభ కనబరుస్తూ.. అంకితభావం తో సేవలందించి నందుకు గాను స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐ రాజు ఎస్సై విశ్వతేజను అభినందించారు.

## ఉత్తమ అవార్డును అందుకున్న కూసుమంచి ఏఓ వాణి......

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా కూసుమంచి మండల అగ్రికల్చర్ అధికారి రామడుగు వాణి ఎంపికైయ్యారు. ఈ మేరకు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదగా వ్యవసాయ శాఖ నుండి ఉత్తమ అధికారి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నానని, ఆ పనికి గుర్తింపు లభించిందన్నారు. జిల్లా కలెక్టర్ కి, డీఏఓ పుల్లయ్య కు, ఏడీఏ సతీష్ కు ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలు, రైతులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## కూసుమంచి ఎంఈవోగా రామాచారి

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..




కూసుమంచి మండల విద్యాశాఖ అధికారిగా బి.వెంకట రామాచారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రామాచారి ప్రస్తుతం నేలపట్ల హైస్కూల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది, హెచ్ఎంలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను కూసుమంచి ఎంఈవో గా నియమిస్తూ తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మదన్ మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

## కూసుమంచి గంగాదేవి చెరువు వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ....



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కూసుమంచి జిపిలోని గంగాదేవు చెరువు(అమృత్ సరోవర్) వద్ద అడిషనల్ DRDO శిరీషా శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎ పి ఓ అప్పారావు, ఇ సి కరుణ, టి ఎ హరినాయక్, పంచాయతీ కార్యదర్శి నీరజ, ఫీల్డ్ అసిస్టెంట్ తారాచంద్, ఇతర టి ఎ లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కూసుమంచి జి పి సిబ్బంది లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం (సూర్య బ్యూరో):

....మున్నేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ...లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దుఅధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలి....ఎగువ నుంచి భారీగా వరద ఉదృతి ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ....గత వరద అనుభవాలు దృష్టిలో పెట్టుకుని సహాయ చర్యలకు ప్రణాళిక సిద్ధం చేసి సన్నద్ధంగా ఉండాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

## ఏదులాపురం జడ్పీహెచ్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :



ఏదులాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెడ్ మాస్టర్ శివ కుమారి, తోటి ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, భూక్య సురేష్ నాయక్ విచ్చేసారు , హెడ్ మాస్టర్ శివకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ శివకుమారి, కాంగ్రెస్ ఏదులపురం నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను పూలమాలలతో సత్కరించి గౌరవ వందనం చేసి వారిని స్మరించుకుంటూ తదనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ 1947 ఆగష్టు 15కు ముందు బ్రిటిష్ నిరంకుశ పాలనలో భారతావని పేదరికం, అవిద్యతో అభివృద్ధి లేకుండా అణిచివేయబడిరది. నాటి భారత స్వాతంత్ర్య సమరయోదుల అలుపెరగని పోరాటం వారి త్యాగాల వలన సిద్ధించిన స్వతంత్ర భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా ఎదగడానికి అందరం కృషి చేయాల ంటూ 2025 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వం 2047 నాటికి భారత్ 100 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించే సమయానికి భారత్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చెందించాలనే లక్ష్యంతో పాలన జరగాలని సంకల్పించిన 'వికసిత్ భారత్ – 2047' థీమ్‌ను విద్యార్థులకు గుర్తు చేస్తూ త్యాగం, సమగ్రత, అహింస, అంకితభావం, గౌరవం వంటి అంశాలను విద్యార్థులు అలవర్చుకొని దేశాభివృద్ధికి పాటుపడాలంటూ వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి తోడ్పడేలా ఎదగాలంటూ జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులను టెక్నికల్ విద్యతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ మీ తల్లిదండ్రుల కలలను మీ లక్ష్యాలను సాధించడానికి అద్భుతమైన ప్రణాళికలతో బోధన చేస్తూ



మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తామని చెబుతూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. స్వతంత్ర భారతంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, మేధావులుగా జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, విధుల పురం తీర్చిదిద్దుతున్నందుకు గర్వంగా ఉందని తెలియజేస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణలో విచ్చేసి నాటి ఉద్యమ స్ఫూర్తిని రగిలించి ఎంతో బావోద్వేగాన్ని కలిగించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఏదులాపురం ప్రాంగాణం విద్యార్థుల హర్షధ్వానాలతో మారు మ్రోగింది. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించి వారిని మరింత ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శివకుమారి, కాంగ్రెస్ ఏదులపురం కార్యకర్తలు వెంపటి రవి, భూక్య సురేష్ నాయక్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, కళ్యం శేష్ రెడ్డి, వెరుపుల జయప్రద , విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..

-ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ఉత్తమ అధికారిగా తాసిల్దార్ రాంప్రసాద్.





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఖమ్మం రూరల్ మండలం తహసిల్దార్ పీ. రాంప్రసాద్ ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఏడాదినరాక్రితం ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన రాంప్రసాద్ వరుసగా రెండు సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులు స్వీకరించడం విశేషం. తమ శాఖ అధికారికి ఉత్తమ అవార్డ రావడం పట్ల ఆయా శాఖల ఉద్యోగులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.మండలవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి రాంప్రసాద్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చింది. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొంది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తాసిల్దార్ ఆఫీస్ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## దరిపల్లి లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:




స్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ ఎ పాలిటెక్నిక్ ఎ ఎంబీఏ ఎ ఎంటెక్) నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం ప్రాంగణం దేశభక్తి గీతాలతో మారుమ్రోగింది. ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరివల్లి కిరణ్ జెండా ఆవిష్కరణ చేసి, గౌరవ వందనం స్వీకరించారు.తరువాత తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ %-% "మన దేశ స్వాతంత్ర్యం అనేది మన మహానాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపార త్యాగాల ఫలితం. వారు తమ ప్రాణాలు అర్పించి సాధించిన ఈ స్వేచ్ఛను మనం కాపాడుకోవడం, మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం యువత ప్రధాన కర్తవ్యం. క్రమశిక్షణ, సమయపాలన, సమాజ సేవ వంటి విలువలను ఆచరిస్తే మాత్రమే భావితరాలకు ఒక సమృద్ధమైన దేశాన్ని అందించగలుగుతాము" అని అన్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం కళాశాల %చీజఅ% విద్యార్థులు అద్భుతమైన గౌరవ వందనం ప్రదర్శించారు. కార్యక్రమం ముగింపులో స్వీట్లు పంచి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బి.టెక్ మరియు ఎంటెక్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ – ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్, నెట్వర్క్, క్లౌడ్ కంప్యూటర్ అండ్ బిగ్ డేటా ప్రవేశపెట్టి తద్వారా ఖమ్మం పట్టణ మరియు రూరల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థుల ప్లేస్మెంట్ లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలకి అకాడమిక్స్ లో మొదటి ర్యాంకు తెచ్చుకున్న బుర్హానుద్దీన్ కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరివల్లి కిరణ్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు.అంతేకాకుండా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన అవుట్ డోర్ గేమ్స్ క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షార్ట్ పుట్ అండ్ ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, క్విజ్ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానం వచ్చిన వారికి వివిధ విభాగాపతుల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు మానస, ప్రియాంక, పుల్లయ్య, రమ్యశ్రీ, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రావణి, మమత రహమతుల్లా, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేయూత అందిస్తున్న జ్యోతి కిరణ్

### దూర ప్రాంత విద్యార్థుల రవాణా కోసం నెలకు ఆరువేల రూపాయలు సహాయం



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –** నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న దూర ప్రాంత విద్యార్థుల రవాణా ఖర్చులు కోసం ప్రతి నెల తన జీతం నుండి రూ 6 వేలు వితరణగా అందిస్తానని ఆ పాఠశాలలో శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పాఠశాల అటెండర్ జ్యోతి కిరణ్ ప్రకటించారు. ఆ పాఠశాల కు దూరప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా గ్రామస్థులు, గ్రామ పెద్దలు తలాకొంత అమౌంట్ వేసుకొని రవాణా ఖర్చులు భరించేవారు. ఈ సంవత్సరం దాతలు ఎవరు ముందుకు రాకపోవడంతో ఆ పాఠశాల కు వచ్చే విద్యార్థులు ఆ పాఠశాల మానే పరిస్థితి వచ్చింది అని తెలుసుకున్న అటెండర్ జ్యోతి కిరణ్ మానవత్వంతో స్పందించి విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించి తన వంతు సహాయం గా నెలకు ఆరు వేల రూపాయలు విద్యార్థుల రవాణా ఖర్చు కు ఇస్తానని తెలపడం తో స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన గ్రామస్థులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అటెండర్ జ్యోతి కిరణ్ ప్రకటన స్పూర్తిగా తీసుకొని అదే పాఠశాలలో బోధన చేసే హింది ఉపాధ్యాయులు రాంబాబు ఒక నెల కు విద్యార్థుల రవాణా ఖర్చు కు పదివేల రూపాయలు అందిస్తానని ముందుకు రావడం జరిగింది.మరొక ధాత నెల్లిపాక పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ అక్కిన అచ్యుతరామారావు విద్యార్థుల రవాణా ఖర్చుకోసం ఒక నెలకు రూ 10వేలు అందించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్ కోసం మరికొందరు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణా ఖర్చుకోసం నేలనేల రూ 6వేలు అందిస్తానని తెలిపిన అటెండర్ జ్యోతి కిరణ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్కా శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 79 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలో ప్రజా భవన్ పార్టీ కార్యాలయంలో79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని త్రివర్ణ జెండాను ఎగరవేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూభారత స్వాతంత్ర్య ప్రయాణం అపారమైన త్యాగం, ధైర్యం, ఐక్యతతో నిండిన మార్గంలో సాగింది. 1857లో మొదలైన సిపాయిల తిరుగుబాటు నుంచి క్విట్ ఇండియా ఉద్యమం వరకు స్వాతంత్ర్య సమరయోధులు, భారతీయ ప్రజలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినా సరే వారు వెనక్కి తగ్గలేదు. పరాయి పాలన నుండి తమను తాము రక్షించుకోవడానికి ఈ దేశాన్ని స్వేచ్ఛగా మార్చడానికి వారు ఎన్నో కష్టాలు పడ్డారు. త్యాగాలు చేశారు. మన స్వాతంత్ర్య కోసం పోరాడిన ఎంతోమంది ధైర్యవంతుల కారణంగానే మనం ఈనాడు స్వేచ్ఛగా ఉన్నాము. భగత్ సింగ్, రాణీ రుద్రమదేవి, లక్ష్మీబాయి, సుభాష్ చంద్రబోస్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే ఎంతో మంది వీరులు తమ జీవితాలను మన దేశ స్వాతంత్ర్య కోసం అంకితం చేశారు. వారి సంకల్పమే మనకు స్పూర్తిని ఇస్తుంది. మన దేశం విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల కలిసిన భూమి మన భారత భూమి అని ఈ సందర్భంగా తెలియపరచారు. భారతదేశానికి ఎన్నో ఆర్థిక, రక్షణ, వ్యవసాయ, పారిశ్రామిక లాంటి మరెన్నో సంస్కారాలను అందుబాటులోకి తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియపరిచారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత 10 సంవత్సరాలుగా దొరల చేతలు దోపిడీకి గురిందని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేదవాడు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఎన్నో మంచి పథకాలు పేదవాడికి సన్నబియ్యం, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా( రైతు కూలీలకు), రైతు బీమా, రైతు రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు ఉచిత ప్రయాణం, పేదవాడి సొంత ఇంటి కళ, ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, భూ భారతి, 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇలా మరెన్నో పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలియపరిచి మరొకసారి అందరికీ79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుల సైదులు, యూత్ నాయకులు తరుణ్ రెడ్డి , అసంఘటిత అనుబంధ సంఘాల నాయకులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అంబరానంటేల 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అంబరాన్ని అంటేల సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మారావు నేతృత్వంలో పార్టీ కార్యాలయం, భద్రాచలం బస్టాండ్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ నేపథ్యంలో కుంజా ధర్మారావు మాట్లాడుతూ, 1857లో తొలి స్వాతంత్ర్య సమరం నుంచి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందే వరకు, మన దేశ చరిత్ర త్యాగాలతో, పోరాటాలతో రక్తసిక్తమైందని గుర్తుచేశారు. జల్లియన్‌వాలాబాగ్ నరమేధం, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ వీరోచిత పోరాటం చేసిన మహనుభావులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల రక్తం ఒక్క బొట్టు వృథా కాకుండా, ఈ దేశాన్ని బలంగా, గర్వంగా నిలుపుకోవడం ప్రతి భారతీయుడి పవిత్ర బాధ్యత అని అన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రత, అభివృద్ధి, రైతు,పేద సంక్షేమం, మౌలిక సదుపాయాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు.ఆపరేషన్ సింధూర్" వంటి సైనిక విజయాలు, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే ప్రభుత్వ ధైర్యసాహసాల నిదర్శనమని స్పష్టం చేశారు. దేశం కోసం చేసిన త్యాగాల జ్యోతి ఎప్పటికీ ఆరిపోకుండా, ప్రతి పౌరుడు దేశం కోసం జీవించే సంకల్పంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన పోరాటాల త్యాగల ఫలితమే నేడు మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చింద న్నారు.ప్రతి పౌరుడు దేశ సమగ్ర ప్రగతి కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, చెల్లుబోయిన వెంకన్న,మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్ర శేఖర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బిజెవైఎం . నాయకులు మునిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల కార్యదర్శులు కనసాని శ్రీనివాస్, దురుసోజు పాండురంగ చారి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, ఓం సాయి, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి కాలాన్ని పెంచడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ ఎల్లిన రాఘవరావు




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** సహకార సంఘం చైర్మన్ గా కొనసాగుతున్న ఎల్లిన రాఘవరావు పదవీకాలం శుక్రవారంతో ముగియడంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జరగనున్న ఎన్నికలు అయ్యేవరకు ప్రస్తుతం చైర్మన్ గా బాధ్యతలు వహిస్తున్న వారినే కొనసాగించాలని నిర్ణయించడం పట్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు, స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తమ ప్రతిభకు అత్యుత్తమ పురస్కారం



**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –** 79వ భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో విధులలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన గుండాల, ఆళ్లపల్లి మండలాల ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ సపావత్ సోమన్న కు తెలంగాణ వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యుత్తమ పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో విధులు చిత్తశుద్ధితో నిర్వహించి మరిన్ని అవార్డులు అందుకుంటానని అన్నారు. ఈ అవార్డు తనకు రావడానికి కృషి చేసిన జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రషీద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, గుండాల పోలీస్ స్టేషన్లో సిఐ రవీందర్, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యనారాయణ, గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ విప్పా సత్యనారాయణ, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సురేష్, గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. వీరితోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు. వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

# బోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని బోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనకు వచ్చిన, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యకు , బోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని యూత్ ఆధ్వర్యంలో వినతి పత్రం శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. కల్తి చంద్రశేఖర్, మాడె చంద్రశేఖర్, మేకల సతీష్, ఎట్టి ప్రశాంత్ నల్లభోతుల సతీష్ లుమాట్లాడుతు,పరిపాలన సౌలభ్యం లేనందున బోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ బోడును మండలం గా ఏర్పాటు చేయకపోవడం సరైనది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, బోడు మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బోడు గ్రామానికి చుట్టుపక్కల ఉన్న 12 గ్రామపంచాయతీల ప్రజల అభిప్రాయం మేరకు బోడు నుమండలంగా ఏర్పాటు చేయాలన్నారు.

# మండలంలోఘనంగా జాతీయ జెండావిష్కరణ




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవంసందర్భంగా జాతీయ జెండా వేడుక లు ఘనంగా శు క్రవారం నిర్వహించారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ .లంకపల్లి. వీరభద్రం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో. మల్లేశ్వరి, స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ బత్తుల. సత్యనారాయణ, బేతంపూడి సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు లక్కీ నేని. సురేంద ర్ రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ప్రిన్సిపాల్, కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్ట్ అధికారి. గోవిందరావు, టేకులపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు. కోరం. కనకయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బానోత్. హరిప్రియ నాయక్, మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, వాడవాడలలో వివిధ పార్టీల నాయకులు జెండావిష్కరణలు చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

# టేకులపల్లి తహశీల్దార్‌కు ఉత్తమ ప్రశంసా పత్రం





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల తాసిల్దార్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను తహశీల్దార్ లంకపల్లి ,వీరభద్రానికి ఉత్తమ ప్రశంసాపత్రం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి .తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి. తుమ్మల .నాగేశ్వరరావు చేతుల మీదుగా మండల తాసిల్దార్ ఈ పురస్కారాన్ని అందుకోవడంతో మండల కార్యాలయ సిబ్బంది హర్షం ప్రకటించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి .పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా ఉ న్న తా ది. కా ర ు లు పాల్గొన్నారు. ఉత్తమ తాసిల్దార్ గాఎంపికైన లంకపల్లి. వీరభద్రం టేకులపల్లి తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే భూభారతి దరఖాస్తులు, ఆన్లైన్ ప్రక్రియ, రెవెన్యూ సంబంధించిన సమస్యలకు పరిష్కారము చూపించిన చొరవతో జిల్లా కలెక్టర్ జితేష్ వి.ఊ పాటిల్ ఉత్తమ తాసిల్దారుగా ప్రకటించడం సంతోషకరమని మండల ప్రజల సంతోషం వ్యక్తం చేసారు.

# చిన్నారుల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్) – అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాల చెరువు ఎంపియుపిఎస్ఎస్ స్కూల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన తరువాత పలు కార్యక్రమాలు కూడా చేపట్టారు. అందులో చదివే చిన్నారులు త్రివర్ణ పతాకాన్ని తమ చిట్టి చిట్టి చేతులతో రకరకాలుగా చూపించి పిల్లలు ముచ్చటించారు.

# పంద్రాగస్టు నాడే పీవో పండంటి బిడ్డకు తండ్రి



సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం



పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రి

భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్) – భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే....భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు.ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు

**సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం**

సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. తల్లి,బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయినప్పటికీ... బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు

ఆగస్టు15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్య్ర దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యలో తనదైన శైలిలో మార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు పీవో రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా.వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడం అందరి చేత ప్రశంసింప జేసింది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్ మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాప విజయ్,మిడ్ వైఫ్ విజయం శ్రీ, పుష్పలత హెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి,సునీత,కళ్యాణి,ఓ.టి అటెండెంట్స్ నిర్మల, సుజాత, ఖాజా, శివ ఏడిఎం హెచ్ ఓ డా. సైదులు,డా. చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ ఐఏఎస్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

# దమ్ము చక్రాలతో రోడ్ల ధ్వంసం

**రూ.కోట్లతో చేసిన అభివృద్ధి మూన్నాళ్ల ముచ్చటే**

**చక్రాలకు రబ్బరు తొడుగులు లేకే సమస్య**

**పట్టించుకోని అధికారులు**

**రైతుల్లో అవగాహన కరువు**




చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్) – దమ్ము చక్రాల తాకిడికి కోట్లు ఖర్చుచేసి అభివృద్ధి పరిచిన రోడ్లు ఛిద్రమవుతు న్నాయి. వేసిన రహదారులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. కేవలం రైతులకు అవగాహన లేక రోజూ పొలాలకు దమ్ము చక్రాలు తగిలించుకొని ట్రా క్టర్‌పై వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. అధికారులు అటు రైతులకు అవగాహన కల్పించడంతోపాటు పూర్తి స్థాయిలో చర్యలుచేపట్టకపోతే రోడ్లు గోతులమయంగా మారుతాయి. మండలంలో చంద్రుగొండ,రావికంపాడు, పోకలగూడెం, దామరచర్ల, అయ్యనపాలెం, మద్దుకురు, సీతాయిగూడెం తదితర గ్రామాలలో రైతులు వరి సాగు చే స్తుంటారు. వరి పంట వేయాలంటే ముందుగా పొలాన్ని తడిపి దమ్ము చక్రాలతో దున్నాల్సి ఉంది. ఇందు కు ట్రాక్టర్లకు ఇనుప చక్రాలను అమర్చి రోజూ రైతులు తారు, సిమెంట్ రోడ్ల మీదుగా పొలాలకు వెళ్తుంటారు. దీంతో రోడ్లపై గీతలు పడడంతోపాటు గుంతలు ఏర్పడి ధ్వంసమవుతున్నాయి. ప్రధానంగా రైతులు ఇనుప చక్రాలకు రబ్బరు తొడుగులు అమర్చి నడిపితే రోడ్లు దెబ్బతినే అవకాశం ఉండదు. అవగాహన లేక రైతులు ట్రాక్టర్లు నడపడంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మిస్తున్న రోడ్లు మూన్నాళ్లకే ధ్వంసమవుత న్నాయి. దీంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసిన ఏడాదికే రోడ్లు మరమ్మతులకు గురవుతోంది.మండలంలోని రోడ్లు అధ్వానంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు దమ్ము చక్రాలకు రబ్బరు తొడుగులు వేసుకునేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సేవాభావానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు

**అంగన్వాడీ టీచర్ ఉషకు ప్రభుత్వ ప్రశంస పత్రం**

అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్) – అశ్వరావుపేట అంగన్వాడీ టీచర్ ఉషా దేవి అవార్డు అందుకున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తగూడెం పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్ యన్. ఉషదేవి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రశంస పత్రం అందుకున్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖలో 2007 నుండి అంగన్వాడీ టీచర్‌గా సేవలందిస్తున్న ఉష, ప్రస్తుతం అశ్వారావుపేట గెస్ట్ హౌస్ అంగన్వాడీ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్నారు.జిల్లా



కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆమె సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సోమేశ్వర్, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్ యాదవ్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ కొమరం శాంతారావు, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్, రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్, పశుసంవర్ధక శాఖలో డాక్టర్ వివేక్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో డిడివో డాక్టర్ సంఘమిత్ర, ఆళ్లపల్లి భగత్ సింగ్ సెంటర్లో జిల్లా కార్యవర్గ సభ్యులు వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, గ్రామపంచాయతీలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, మర్కోడు గ్రామపంచాయతీలో పుష్పరాజు, జడ్.పి.హెచ్.ఎస్, ఎంపీపీఎస్, ఆశ్రమ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాలు, ఈసం ముత్తయ్య, అగ్గి రామకృష్ణ, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి శిరీష, డాక్టర్ రేవంత్, ప్రముఖ వ్యాపారస్తులు, వివిధ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# నాయకా....నీతి కబుర్లు చాలించు...



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** షెడ్యూలు చట్టాలను అధికారులు పాతరేస్తుంటే వంత పాడిన నాయకుడే గిరిజన చట్టాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు దుబ్బారాజు అన్నారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆక్రమిత భూములను కాపాడాలని 130 రోజులు దీక్షలు చేసిన సందర్భంలో గిరిజనులకు మాయ మాటలు చెప్పి వారిని వంచించిన గిరిజన నాయకుడు పాయం సత్యనారాయణ ఆదివాసి చట్టాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆదివాసీల చైతన్యం, అభివృద్ధిని అడ్డుకుని అదే ఆదివాసీలను అడ్డం పెట్టుకుని ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్ల దగ్గర వసూళ్లు చేసేందుకు పన్నాగం పన్ని గొడవలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. చర్ల మండలం కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చీమలపాడు గ్రామంలో ఆదివాసీ గిరిజన మహిళలు ఏర్పాటు చేసుకున్న శ్రీ సిర్రాజు మహిళా ఇసుక క్వారీ ట్రైబల్ లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహాయక సహకార సంఘంపై అధికారులకు పిర్యాదు చేసింది అతడు కాదా అని ప్రశ్నించారు.ఒక గిరిజన సంఘాన్ని అడ్డం పెట్టుకుని దానికి అధ్యక్షుడిగా కొనసాగుతూ ఆదివాసీల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు.గురివింద గింజ తనక్రింద ఉన్న నలుపు ఎరగనట్లు దొంగే దొంగే దొంగా దొంగా అని అరిచినట్లు కుట్రలకు కుతంత్రాలకు పరాకాష్టగా ఉన్న వారు కొత్త చిచ్చులు పెడుతూ మళ్లీ తెరవెనుక..వాళ్ళున్నారు వీళ ్ళున్నారని ఏమీ తెలియని అమాయక ఆదివాసీల మధ్య గొడవలు సృష్టించడం మానుకోవాలని,ఇసుక క్వారీల్లో షెడ్యూల్ చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనంపై దమ్ముంటే పోరాటం చేయాలని సూచించారు. ఆదివాసీలను నమ్మించి వారిని మభ్యపెట్టిన నాయకుడు చట్టాలు గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. కొందరు గిరిజనేతరులు తో కుమ్మక్కై వ్యక్తిగత స్వార్థం కోసం చట్టాల గురించి సదర నాయకుడు వల్లించడం గురిగింజ సామెతని గుర్తు చేస్తుందన్నారు. గిరిజనుల పేరు చెప్పి పోరాటాలు చేసే ఈ నాయకుడు గిరిజనుల కోసం ఏం సాధించాడో చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజన కోసం తాము ఏమి చేస్తున్నామో. తాళ్లూరు వాగు వద్ద రూ.కోట్ల విలువైన భూములను పేదలకు ఇప్పించడం ఒక ఉదాహరణ అన్నారు.షెడ్యూల్ చట్టాల రక్షణ కోసం భవిష్యత్తులోనూ మడం తిప్పని పోరాటాలు చేస్తామన్నారు. కొందరు గిరిజనేత్తర బడా బాబుల చెప్పుచేతల్లో ఉన్న ఇలాంటి గిరిజన నాయకులను త్వరలో ఆదివాసులు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇసుక ర్యాంపుల విషయంలో సదరు నాయకుడు డబ్బుల కోసం తొత్తుగా మారవద్దని హితవు పలికారు.

## పురుగుమందు తాగి యువతి మృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** వివిధ కారణాలతో నిశ్చితార్థం ఆగిపోవడంతో ఓ యువతి మనస్తాపంతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై సైదా రహూఫ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చీమలగూడెం గ్రామానికి చెందిన అరెం గౌతమి (22)కి అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో ఆరు నెలల క్రితం పెళ్లి సంబంధం కుదిరింది. నిశ్చితార్థం జరిగే క్రమంలో వివిధ కారణాలతో ఆగిపోయింది. అప్పటి నుంచి తీవ్ర మనస్తాపంతో ఉంది. కాగా శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు గుండాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యం అందిస్తుండగానే మృతి చెందింది. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించారు. సకాలంలో వైద్యం అందలేదని కుటుంబ సభ్యుల ఆరోపణ పురుగుమందు తాగి యువతిని ఆసుపత్రికి తీసుకరాగా ఇద్దరు వైద్యాధికారులు లేరని సకాలంలో వైద్యం అందలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైద్యశాలకు వచ్చిన వైద్యులు జెండా ఎగురవేసి మధ్యాహ్నం వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే యువతిని వైద్యశాలకు తీసుకొని వచ్చారు. కొంత సమయం తర్వాత స్టాఫ్ నర్స్ వచ్చి పరీక్షిస్తుండగానే మృత్యువాత పడింది. సమయానికి వైద్యులు ఉన్నట్లయితే యువతికి వైద్యం అంది బ్రతికేదని లేకపోవడం మూలానే జరగాల్సిన నష్టం జరిగిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ప్రస్తుత సీజన్లో అందుబాటులో ఉండాల్సిన వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో యువతి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ రెవిన్యూ ఉద్యోగిగా వీరన్న

**జిల్లా కలెక్టర్, మంత్రి తుమ్మల చేతులమీదుగా ప్రశంసాపత్రం అందజేత**

**అభినందించిన ఇల్లందు ఎమ్మార్వో కార్యాలయ ఉద్యోగులు**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు ఎమ్మార్వో కార్యాలయంలో ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న వీరన్నకు ఉత్తమ రెవెన్యూ ఉద్యోగిగా గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆధ్వర్యంలో ఇల్లందు తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీరన్నకు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసపత్రం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సహోద్యోగి అయిన వీరన్న ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికవడం పట్ల ఇల్లందు ఎమ్మార్వో రవికుమార్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## జాతీయ జెండా పట్ల గౌరవంమెక్కడ..?

**అధికారుల నిర్లక్ష్యం**



**అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట పట్టణంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపకార్య నిర్వాహక ఇంజనీరు కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి ఏర్పాటు చేసినటువంటి జాతీయ జెండా సూర్యస్తమయం అయినప్పటికీ తొలగించకపోగా, జండా కర్ర కింద భాగంలో జాతీయ జెండాను మడిచి కట్టివేసి విడిచి పెట్టేశారు. జాతీయ జెండాకు ఇచ్చే గౌరవం ఇదేనా,వీరు నిర్లక్ష్య ధోరణి పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఉత్తమ తాసిల్దార్‌గా ధనియాల వెంకటేశ్వర్లు

**మంత్రి తుమ్మల చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకు భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలం తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ వ్యవధిలోనే భద్రాచలం ఉత్తమ తాసిల్దార్ గా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదగా 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రం అందుకున్నారు. తాసిల్దార్‌కు భద్రాచలం గిరిధర్ బుద్ధ నరసింహ రావు. భద్రాచలం రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## టిఎన్‌జీో కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** టిఎన్‌జిఓ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రటరీ బాలకృష్ణ గారి ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వతంత్ర పోరాటయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు..అనంతరం జాతీయ జెండా టి ఎన్జీవో భద్రాచలం అధ్యక్షులు డెక్కర్ నరసింహారావు చేతుల మీదుగా ఎగురవేశారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడారు. భారతదేశ స్వతంత్రానికిఎందరో మహానుభావులు పోరాడి ప్రాణ త్యాగాలు చేశారని అందుకే మనం దేశంలో ప్రశాంతంగా ఉండగలుగుతున్నామన్నారు. త్యాగమూర్తులు వాళ్ళ త్యాగాలు ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందన్నా రు.ఈ నేపథ్యంలో ప్రజలకు ఆయన స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబాబు మాట్లాడుతూ ఐక్యమత్యంతోనే ముందుకు పోతే ఎంతటి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసుకోవచ్చు అని స్వాతంత్ర పోరాటం తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, శ్రీ కుమార్, గంగరాజు, గాంధీ, అనిల్ కుమార్, ప్రమోద్, శ్రీనివాస్, రాజు, అంజిబాబు, విజయ కుమారి, రూప, సదానందం, రాజ్యలక్ష్మి తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని మద్దుకూరు గ్రామంలో గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంకాలం 50 మంది పిల్లలకు ఉచిత విద్య ఉచిత భోజనం ట్యూషన్ అనే కార్యక్రమం జరుగుతున్నది. అందులో భాగంగా 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనముగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణకుమారి పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం గురించి ఎంతోమంది మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చింది అని పిల్లలకు వివరించారు. అలాగే ఆటలు పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందించారు. అలాగే ఇలాంటి చక్కని కార్యక్రమాన్ని అందిస్తున్న గో ఇండియా ట్రస్ట్ సంస్థ వారిని అభినందించారు.ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్యూషన్ ఇంచార్జ్ రామకృష్ణ ను కృష్ణవేణి అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నాగరాజు, మణి, పిల్లలు తల్లిదండ్రులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)** - చర్ల మండల కేంద్రంలోని సాయి మందిరం సమీపంలో శుక్రవారం యాదవుల ఆరాధ్యదైవం శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ ఈదయ్య,మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, శివ్వారపు వీరభోగా చారి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు సంఘటితంగా దైవ కార్యములు చేయడం అభినందనీయమన్నారు. మున్ముందు శ్రీకృష్ణ ఆలయానికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సభ్యులు, యాదవ సంఘం పెద్దలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు బంటు నరసింహారావు, మద్దిబోయిన సత్యనారాయణ, తెల్లమేకల శ్రీను, యాలం రమేష్, దగ్గుపల్లి రమేష్,సాయిల సతీష్, జెట్టి నరసింహ మూర్తి,సాయిల శ్రీను,బచ్చు హరీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ద

# ఆర్గానిక్ రైతులకు ప్రశంసా పత్రాలు



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ఆర్గానిక్ రైతులకు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా, రైతువేదిక వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, విజయ వంశీ, వ్యాపారవర్గాల ఆధ్వర్యంలో 4 మంది రైతులకు ప్రశంసా పత్రాలను అందజేసి, ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగిందని, విశ్వహిందూ పరిషత్ అర్చక పురోహిత్ జిల్లా సహా ప్రముఖ్ గుండెబోయిన రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని, ఆళ్లపల్లి మండలంలోని, రాయిపాడు గ్రామానికి చెందిన పెండకట్ల పాపారావు, ఆళ్ళపల్లి కరకపల్లి సతీష్, లక్ష్మీపురం పూనెంవెంకటేష్, రామంజిగూడెం పూనెం శ్రీనులకు వ్యాపారవర్గాలు గౌరీశెట్టి శ్రీనివాస్, అనుమోల వెంకటేశ్వరరావు, బూరుగడ్డ రాములు, నువ్వుల నరసింహారావు, నరెడ్ల వెంకన్న, పాత్రికేయ మిత్రులు బిక్షం,పరమ ప్రభాకర్,అంబోజు ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఆర్గానిక్ పంటల ద్వారా సమాజంలోని ప్రతి మనిషి కూడా ఎలాంటి రోగాలు దరి చేరవని, ఆయురారోగ్యాలతో ఉంటారని, ఆర్గానిక్ పంటలు పండించే రైతులు విరివిరిగా పంటలు పండించాలని వారికి ఈ చిరు ప్రోత్సాహకర సన్మానం ప్రశంసా పత్రాలు అందరూ ఆదర్శంగా తీసుకొని వ్యవసాయం సాగు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఫయ్యూమ్, యోగి, శేఖర్, బుర్రవెంకన్న మోకాళ్ళశేఖర్, పాయం సూరయ్య, వాసన శ్రీకాంత్, శ్రీనాథ్, భరత్,పాయం సత్యనారాయణ, కరకపల్లి సుధాకర్, ఎస్సీసెల్ శ్రీను ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఇల్లందు ప్రజాప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో క్లబ్ లీగల్ అడ్వైజర్ న్యాయవాది దంతాల ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చారి, ఉపాధ్యక్షులు ఎస్.శశికుమార్, నటరాజ్, సభ్యులు రాంబాబు, జహీర్, సురేష్, సలీం, రవి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఇల్లందు పట్టణ పద్మశాలి భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు ఊసకోయల రాజేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు జాతీయ సమైక్యత, సమగ్రతల గురించి మాట్లాడుతూ మన పద్మశాలి కులస్తులందరు దేశం పట్ల అంకితభావాన్ని ప్రదర్శించాలని, ప్రతిఒక్కరూ మహానుభావుల అడుగుజాడల్లో నడిచి దేశ గౌరవాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రఘుబాబు, కోశాధికారి శ్రీనివాస్, గౌరవ సలహాదారు శివనారాయణ, కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని స్థానిక కళాసిబస్తీలోని సీతారామ ఆంజనేయ భజనమందిరం ప్రాంగణం తెల్లవారుజాము నుంచే జాతీయపతాక రంగులతో, పూల అలంకరణలతో సందడి చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్ నాయకులతో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు. జాతీయగీతం అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యువజన అధ్యక్షుడు నరేంద్రుల అనుబాబు, వాసవిక్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, గౌరిశెట్టి పురుషోత్తం, కండె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, ఎలుగూరి మధుబాబు, కటకం సత్యేంద్రకుమార్, తీర్థాల నాగరాజు, కటకం బాలకృష్ణ, పసుమర్తి వాసు, తాటిపల్లి సుబ్బారావు, చంద్రుపట్ల రోశయ్య, జొన్నల ఉపేంద్రనాద్ గుప్తా, గౌరిశెట్టి కృష్ణ, గౌరిశెట్టి నగేష్, బోనగిరి రమేష్, అర్వపల్లి గణేష్, డోకుపర్తి అంజయ్య, కొత్తగుండ్ల లక్ష్మణ్రావు, లగడపాటి సత్యనారాయణ, తల్లాడ నాగేశ్వరరావు, సైఫా రాజశేఖర్, నూకల పుల్లారావు, మామిడాల భాస్కర్, నాగేశ్వరరావు, దివ్వెల నాగేశ్వరరావు, కర్నాటి వెంకటేశ్వర్లు, చారుగుండ్ల రాజేశ్వరరావు, పుల్లకండ సుబ్బారావు, గ్రంథసిరి నరేందర్, పెద్ది కమలాకర్, కొత్తగుండ్ల కుమార్, తాటిపల్లి వెంకన్న, ఆర్యవైశ్య యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారులుగా ఎంపికైన జూలూరుపాడు మండల అధికారులు







## మంత్రి తుమ్మల,కలెక్టర్ ,ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేత

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** జూలూరుపాడు మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపికయ్యారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపికైన అధికారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో మండల పరిధిలోని గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు పంచాయతీల్లో పారిశుధ్య పనులను నిత్యం పర్యవేక్షిస్తున్న జూలూరుపాడు ఎంపీఓ తులసీరామ్ ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న రెవిన్యూ ఇది స్పెక్టర్ సిహెచ్ ఆదినారాయణ ఉత్తమ ఆర్ఐ గా అవార్డు అందుకున్నారు. భద్రాద్రి జిల్లా అటవీ శాఖ ఉన్నత అధికారుల చేతుల మీదుగా జూలూరుపాడు అటవీ రేంజ్ అధికారి జి ప్రసాదరావు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కనకపుడి దయానంద్ సేవలకు ప్రసంసా పత్రాన్ని అందుకున్నారు. జూలూరుపాడు పోలీస్ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఎం మురళి ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. జూలూరుపాడు టౌన్ ఏ లైన్ మెన్ నల్లగట్ల భాస్కరరావు సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ అవార్డు అందుకున్నారు. ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా వెంగన్నపాలెం గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గోరపుడి లక్ష్మినారాయణ ప్రసంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ అవార్డులకు ఎంపికైన అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు. ఉత్తమ అధికారులుగా ప్రశంస పత్రాలు అందుకున్న అధికారులను పలు రాజకీయ పార్టీల నాయకులు,మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక ఆమ్ బజార్ ఏరియా జెండాల ఏరియా కు చెందిన రవి శివకుమార్ (55) అనే వ్యక్తి శుక్రవారం నివాస గృహంలో ఉరివేసుకొని ఆత్మ చేసుకున్నారు. మృతుడు ఇల్లందు పట్టణ నివాసి కావడంతో ఆయన భౌతిక ఖాయాన్ని చూడడానికి అనేకమంది తరలివచ్చారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉన్న ఆయన భౌతిక ఖాయాన్ని సందర్శించారు. అయితే మృతుడు గుజరాత్ రాష్ట్రంలో పనిచేస్తున్నాడని, భార్య, కూతురు ఇల్లందులో నివాసం ఉండటంతో అప్పుడప్పుడు వచ్చి వెళు తుంటాడని తెలిసింది. శుక్రవారం సాయంత్రం బయట నుండి ఇంటికి వచ్చి తన గదిలో పడుకున్నాడని, మధ్యలో లేచి చూడగా ఉరి వేసుకుని ఉండటంతో చుట్టుప్రక్కల వాళ్లకు చెప్పినట్లు మృతుని భార్య పేర్కొంది. మృతుని బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న ఎస్ఐ శివరామకృష్ణ

## ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు





**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-** వృత్తి ధర్మంలో నిబద్ధతతో పనిచేసి బాధ్యతాయుత ఉద్యోగ కర్తవ్య నిర్వహణలో ప్రతిభ కనబరిచిన చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ కు ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్ చేతుల మీదుగా చంద్రుగొండ ఎస్సై ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ను మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ప్రత్యేకంగా అభినందించారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకొని అందరి మన్నలను అందుకోవటం తృప్తి నిచ్చిందని శివరామకృష్ణ అన్నారు. నాకు గుర్తింపు రావడానికి నాకు తోడ్పాటును ఇచ్చిన నాతోటి ఉద్యోగులకు, అలాగే ప్రజా ప్రతినిధులకు, వివిధ పార్టీ నాయకులకు, నాకు సహకరించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 450 మీటర్ల భారీ జాతీయ జెండాతో మార్నింగ్ వాకర్స్ ర్యాలీ





**స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదర్శన**

**సమాజ హితం కోరుతూ ప్రతి ఒక్కరు దేశ భక్తిని చాటాలని మనవి**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం మార్నింగ్ వాకర్స్ క్లబ్-ఆరోగ్య జీవన యాత్ర బృందం ఆధ్వర్యంలో 450 మీటర్ల భారీ జాతీయ జెండాతో ప్రధాన రహదారిపై ప్రదర్శన నిర్వహించారు. ఈ భారీ ప్రదర్శనను కొమరం భీమ్ విగ్రహం వద్ద ప్రారంభించి సాయిబాబా ఆలయం వద్ద నుంచి అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. మార్నింగ్ వాకర్స్ సభ్యులు మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా దేశభక్తిని చాటాలని, భారతదేశానికి స్వతంత్రం సాధించేందుకు నాటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోరుతూ దేశ సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వృత్తి, వ్యాపార రీత్యా ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండెందుకు సాధన కృషి చేయాలని కోరారు. ప్రతి రోజు ఉదయం క్రమం తప్పకుండా నడక, వ్యాయామం, యోగ చెయ్యాలని సూచించారు. తద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ప్రకృతిని కాపాడాలని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చావ.రవి కి అభినందన



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని సుమారు ఏడు లక్షల మంది ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహించే స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) నూతన ప్రధాన కార్యదర్శిగా టియస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ.రవి ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంగా పాల్వంచ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఏ విజయభాస్కర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సందర్భంగా చావ రవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ఎజెండాగా పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగం మనగడం కోసం, సిపిఎస్ రద్దు చేయడం కొరకు జాతీయస్థాయిలో ఉద్యమం నిర్మిస్తామని తెలిపారు, నూతన విద్యా విధానంలోని లోపాలను సవరించాలని, ఆదాయ పన్ను చట్టంలో మార్పులు చేయాలని కోరారు. తెలంగాణ విద్యాశాఖ కూడా ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈనెల 23న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ అభినందన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మురళీ మోహన్, ఎం. వెంకటేశ్వర్లు, వి.వరలక్ష్మి, ఎం.రాజయ్య,, రాష్ట్ర కమిటీ సభ్యులు , బి. కిషోర్ సింగ్, జిల్లా కార్యదర్శి ఎస్కె పాషా, హతీరామ్, టి.శ్రీనివాస్,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఏ.వీరన్న మైనారిటీ బాధ్యులు జీవన్, సీనియర్ నాయకులు మాన్సింగ్,రాజులు, వి టి ఆర్ మోహన్ రావు,వెంకన్న, పాల్గుణ,శ్రీరామ్,హరి, బాలు,జానకిదేవి,ప్రకాష్ కుమార్, తదితరులున్నారు.

# కేటిపిఎస్ - 5, 6 దశలలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** కేటిపిఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర రావు ఆధ్వర్యంలో 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర రావు మాట్లాడుతూ సుమారు 90 సంవత్సరాల పాటు మన జాతీయ నాయకులు, భారత ప్రజలు ఎన్నో పోరాటాలు చేసి, ఎందరో ప్రాణ త్యాగం చేయటం ద్వారా భారత దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించి పెట్టటం జరిగిందన్నారు. ఆ అమరుల త్యాగం వృధా పోకుండా మనమందరం కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో అలాగే రాష్ట్ర అభివృద్ధిలో అలాగే దేశ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే గాక సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి మన వంతు సాయం అందించాలని, అదే మనం ఆ త్యాగధనులకు ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లు టి . సత్యనారాయణ, జి.వి. ధర్మారావు, పి . కృష్ణ, మోక్షవీర్, డివై.సి.సి.ఏ పి. రామారావు, ఇంచార్జ్ ఎస్ఈ డి.వరప్రసాద్, ఎస్ పి ఎఫ్ ఆర్ఐ డి కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ,ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడెం పట్టణం లోని 57డివిజన్ గాజులరాజం బస్తీలో స్వాతంత్ర్రదినోత్సవం సంబరాలు







**కొత్తగూడెం మున్సిపాలిటీ. (సూర్యమేజర్ న్యూస్):** కొత్తగూడెం పట్టణం లోని 57డివిజన్ గాజులరాజం బస్తీలో పలుచోట్లా స్వాతంత్రదినోత్సవం సంబరాలను జరుపుకోవడం జరిగింది. అందులోనే భాగంగా పాకాలపాటి.సరోజ ఇంటి వద్ద ఉన్న ఖాళీస్థలంలో బస్తీ వాసులు జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేశారు. ఈ పతాక ఆవిష్కరణ ముఖ్య అతిధిగా మాజీ కౌన్సిలర్ యం.డి సాహెరా బేగం మరియు సిపిఐ పార్టీ మూడోవ పట్టణ ఏరియా కార్యదర్శి యం.డి యూసుఫ్ పాల్గొన్నారు.జెండా ఆవిష్కరణ తరువాత యూసుఫ్ గారు మాట్లాడుతూ,ప్రతియేటా ఆగస్టు15న జండాను ఎగరావేయడం స్వాతంత్రదినోత్సవం జరుపుకోవడం త్యాగధనుల త్యాగలను, పోరాటవీరులను, ధీరులను గుర్తుచేస్కోవడం జరుగుతింది అందులో ముక్యంగా మహాత్మ గాంధీ, భగతసింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ముక్యులు వీరే కాక మారేందరో మహనీయులు ఉన్నారు. వారందరి సారద్యంలో మనదేశానికి స్వాతంత్ర వచ్చింది అంతే కాక మనదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన డా. బి ఆర్ అంబేద్కర్ మహనీయతను వారు రచించిన సెక్యులర్ రాజ్యాంగం వల్లనే ఈ రోజు వరకు కూడా మన దేశంలో ఎలాంటి కుల మత బేధాలు లేకుండా అందరం అన్నతమ్ముళ్లవలె కలిసి ఉన్నాం. మన దేశ భిన్నత్వంలో ఏకత్వం ఈ పద్దతిని ప్రపంచం దేశాలు పాటిస్తున్నాయి అన్నారు ప్రసంగం అనంతరం పిల్లకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణి చేశారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మాజీ ఆర్మీ జవాన్ వినోద్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన స్వతంత్ర సమరయోధుల గురించి వారు చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్బురం, కార్యదర్శి లెనిన్, ఉపాధ్యక్షులు జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్, ప్రెస్ క్లబ్, గౌరవ సలహాదారు లు రాళ్ల బండి కృష్ణమూర్తి, సభ్యులు పాల్గొన్నారు

# ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు!





**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) :** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలేజీ సెంటర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ పి ఆనంద్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా పి ఆనంద్ బాబు మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గాంధీ, అల్లూరి సీతారామరాజు,భగత్ సింగ్, బాలగంగాధర్ తిలక్, వంటి ఎందరో త్యాగదనులు తమ జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేసి సాధించిన మన స్వాతంత్రాన్ని వృధా కానివ్వమని, యువత ప్రతిజ్ఞ చేయాలని, స్వాతంత్ర పోరాట యోధుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ సభ్యులు సాయిబోయిన శ్రీనివాసరావు, వెంకటనారాయణ, ఏ నాగు, పాండవుల చిన్నారావు, చుక్కా మాధవరావు, పెండ్యాల రామకృష్ణ, పాలవలస శేషు, అక్కల నరేష్, వెలకంటి రఘునాథ్ బాబు, రవి, అప్పారావు నరసింహారావు,, ఎం శ్రీనివాస్ ,, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు గ్యాలంటరీ అవార్డు



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును స్వీకరిస్తున్న ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం పోలీస్ కమిషనర్ కు శౌర్య పతకం (గ్యాలంటరీ అవార్డు) లభించింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఎంతో ధైర్యసాహసాలతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకు గాను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు కేంద్ర ప్రభుత్వం గ్యాలంటరీ మెడల్-2024 కు ఎంపిక చేసింది. ఈమేరకు హైదరాబాద్ గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్యాలంటరీ మెడల్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వీకరించారు. తమ ఉన్నతాధికారికి ఈ అవార్డు రావడం పట్ల ఖమ్మం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.